జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రకటనల ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


రంగారెడ్డి ఆదివారం 12 జనవరి 2025 సంపుటి : 15 సంచిక : 286 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలి

- ఊరికి వెళ్లి అందరితో సంతోషంగా గడపాలన్న చంద్రబాబు
- సొంత ఊరికి వెళ్లి నలుగురితో కలవడాన్ని అలవాటు చేసుకోవాలన్న సీఎం
- మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని వ్యాఖ్యలు
- ఈ సమయంలో అందరూ ఒక చోట కలవడం అవసరమని స్పష్టీకరణ
- సంక్రాంతి ప్రయాణికుల చేరవేతపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- అవసరమైతే ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను ఉపయోగించుకోవాలన్న సీఎం
- ప్రయాణికుల రద్దీ ఉండే రూట్లలో ప్రైవేటు స్కూళ్లు, కాలేజీ బస్సులు తిప్పాలని సూచన



**అమరావతి**

ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ(శనివారం) మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలని అన్నారు. తాను అందుకే మా ఊరికి ప్రతీ సంక్రాంతికి వెళ్తున్నా అని చెప్పారు. సమాజంలో పై స్థాయిలో ఉన్నవారు దీనిని పాటిస్తే, మిగిలిన వారికి అది ప్రేరణగా ఉంటుందని అన్నారు. తాను మా ఊరు వెళ్లే సంప్రదాయానికి తన భార్య భువనేశ్వరినే కారణమని గుర్తుచేశారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలు పెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నా మని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. మనం ఆనందంగా పండుగ చేసుకునేటప్పుడు.. ఆ ఊరిలో పేదవారు కూడా ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. పేదవాడికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన - మిగతా3లో



## కేబినెట్ హోదా ఉన్నవారికి కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్

- కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలు పెంపునకు ప్రభుత్వ నిర్ణయం
- వచ్చే నెల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల జీతం
- అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు సర్కార్ నిర్ణయం
- దీంతో కేబినెట్ హోదాలో ఉన్నవారికి నెలకు అందనున్న మొత్తం రూ. 4.50 లక్షలు

## ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు

వడ్డే ఓబన్న తెలుగువారి కోసం పోరాడారు

నల్లమల కేంద్రంగా గెరిల్లా పద్ధతుల్లో బ్రిటీష్ వారిపై ఆయన పోరాటం చేశారు

కర్నూలు శివారులోని జగన్నాథ కొండపై పట్టుబడి 39 ఏళ్లకే వడ్డె ఓబన్న అమరత్వం పొందారు.

**అమరావతి**

వడ్డె ఓబన్న జయంతి వేడుకలను ఏపీ ప్రభుత్వం నేడు అధికారికంగా జరుపుతోంది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డె ఓబన్న సన్నిహితుడుగా ఉన్నారు. నల్లమల కేంద్రంగా గెరిల్లా పద్ధతుల్లో బ్రిటీష్ వారిపై ఆయన పోరాటం చేశారు. కర్నూలు శివారులోని జగన్నాథ కొండపై పట్టుబడి 39 ఏళ్లకే వడ్డె ఓబన్న అమరత్వం పొందారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రేనాటి వీరుడు ఓబన్న చరిత్ర నేటి తరాలకు తెలపాలని అన్నారు. బ్రిటీష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా వడ్డే ఓబన్న పోరాడారని సీఎం చంద్రబాబు - మిగతా3లో





## 'ఆప్-దా' నుంచి ఫిబ్రవరి 5న విముక్తి

- ఒక చెడు రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయో అన్నీ ఆయనకు ఉన్నాయి
- ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత
- బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారెంటీ
- 'ఆప్-దా' మేనిఫెస్టో తరహాలా ఉండదు
- మేము చేసేదే చెబుతాం"
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



## వైఎస్ అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన జగన్

- తీవ్ర అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన వైఎస్ అభిషేక్ రెడ్డి
- ఇవాళ పులివెందులలో అంత్యక్రియలు
- సతీసమేతంగా పులివెందుల చేరుకున్న జగన్

**కడప**

వైఎస్ అభిషేక్ రెడ్డి పార్థివదేహానికి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నివాళులు అర్పించారు. తన సోదరుడు అభిషేక్ రెడ్డి అంత్యక్రియల నేపథ్యంలో పులివెందులకు వైఎస్ జగన్ చేరుకున్నారు. అనంతరం ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్న వయసులోనే అభిషేక్ రెడ్డి చనిపోవడంపై జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, మరికాసేపట్లో అంత్యక్రియలు ప్రారంభం కానున్నాయి. వైఎస్ అభిషేక్ రెడ్డి తీవ్ర అనారోగ్యం కారణంగా చనిపోయిన సంగతి తెలిసిందే. అభిషేక్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో హైదరాబాద్‌లోని - మిగతా3లో

## భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం

- ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదు
- గ్రీన్ కో ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు..
- ఇంత భారీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది: పవన్ కల్యాణ్
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో గ్రీన్ కో సోలార్ పార్క్
- ప్రాజెక్టును సందర్శించిన పవన్ కల్యాణ్
- తొలుత ఏరియల్ వ్యూ... తర్వాత రోడ్డు మార్గం ద్వారా పరిశీలన



**కర్నూలు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పర్యటించారు. ఇక్కడి గ్రీన్ కో సోలార్ పార్క్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు సైట్ లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. ఏరియల్ వ్యూ అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఇంకా పెడుతూనే ఉన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భారతదేశంలో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ - మిగతా3లో



## రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చు

- రాజ్ ఠాక్రే స్నేహితుడు.. ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు
- ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడను
- అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తాం
- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు

# బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో కట్టల కట్టల డబ్బులు



**భోపాల్ :** సినిమాల్లో చూపించినట్టుగానే గత కొంతకాలంగా మన దేశంలో కొంత మంది ప్రజాప్రతినిధుల ఇంట్లో భారీగా డబ్బు, నగదు, బాండ్లు లభ్యమవుతున్నాయి. ఆ మధ్య జార్ఖండ్ రాష్ట్రంలో హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ( సోదాలు ( చేసింది.. ఆ సమయంలో అతని వద్ద భారీగా నగదు, బంగారం లభ్యమయింది.. దీంతో అధికారులకు దిమ్మతిరిగినంత పని అయింది.తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే హరి వంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరిపారు. అలా సోదాలకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. అక్కడి దృశ్యాలు చూసి వారికి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది. అక్కడ బంగారం చూస్తే కేజీఎఫ్ గోల్డ్ మైన్ కనిపించింది. నగదును చూస్తే.. ఆర్బీఐ మింట్ కాంపౌండ్ దర్శనమిచ్చింది. ఎందుకంటే అక్కడ ఆ స్థాయిలో నిలువలు ఉన్నాయి కాబట్టి.. బంగారం, కట్టల కొద్ది నగదు, వాహనాలు మాత్రమే కాదు అక్కడ ఉన్న మూడు మొసళ్ళను చూసి అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.గత ఆదివారం నుంచి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇతడితో పాటు మాజీ కౌన్సిలర్ రాజేష్ కేసర్వాణి ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం సుమారు 155 కోట్ల రూపాయల పన్నును బిజెపి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఎగవేసినట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మూడు కోట్ల నదులతో పాటు బంగారం, వెండిని అధికారులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బంగారం, వెండి విలువ కోట్లలో ఉంటుందట.మాజీ ఎమ్మెల్యే రాథోడ్, కేశర్వాణి ఇద్దరూ బీడీల వ్యాపారం చేసేవారు. ఇందులో కేశర్వాణి 140 కోట్ల వరకు పన్ను ఎగవేశారట. అయితే దానికి సంబంధించిన దస్త్రాలను సోదాల సమయంలో ఐటీ అధికారులు గుర్తించారు. మరోవైపు కేశర్వాణి స్థిరాస్తి వ్యాపారంలో కూడా ఉన్నాడు.. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఐటి శాఖ అధికారులకు ఒక చిన్న కుంటలో మొసళ్ళుకనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వాటిని చూసి వారు వెంటనే అప్రమత్తమయ్యారు. కేశర్వాణి ఇంట్లో విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి. పని కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. రవాణా శాఖ నుంచి సమాచారం సేకరించి ఆ వాహనాల వివరాలను అధికారులు ఆరా తీస్తున్నారు.. ఇక ఇదే రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో రాథోడ్ మొదట్లో వ్యాపారం చేసేవారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవి కోసం తీవ్రంగా కృషి చేశారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. రాథోడ్ తండ్రి హర్నాం సింగ్ రాథోడ్ గతంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆయన భారీగా డబ్బు సంపాదించారు. తన తండ్రి సంపాదించిన డబ్బు ద్వారా బీడీల వ్యాపారం చేసిన రాథోడ్.. ఆ తర్వాత అంచలంచలుగా ఎదిగాడు. చివరికి ఐటీ అధికారులకు ఇలా చిక్కాడు.

# ఆగని సైబర్ దాడులు

**ముంబై :** మోసగాళ్లు సాంకేతికతను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రజలను మోసం చేసి సొమ్ము దోచుకుంటు న్నారు. తాజాగా భారత్‌లో సైబర్ నేరాల సంఖ్య రోజురోజు కు పెరిగిపోతుండడంతో ముంబైకి చెందిన ఓ వృద్ధురాలు రూ.1.5 కోట్లు పోగొట్టుకుంది. దక్షిణ ముంబైకి చెందిన 78 ఏళ్ల వృద్ధురాలు. ముంబై అత్యంత ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ బంధువు. తనపై మనీ ఫ్రాడ్ ఫిర్యాదు అందిందని పేర్కొంటూ మోసానికి పాల్పడ్డాడు. యుఎస్ నుండి తన కుమార్తెకు ఆహారం పంపడానికి ఒక వృద్ధ మహిళ కొరియర్ సర్వీస్‌ను ఉపయోగించడంతో స్కామ్ చేశారు. వృద్ధురాలు కొరియర్ చేయడానికి ప్రయత్నించగా, మరుసటి రోజు ఆమెను సంప్రదించిన వ్యక్తి తాను కొరియర్ కంపెనీ నుండి మాట్లాడుతున్నానని చెప్పాడు.వృద్ధురాలు అక్రమంగా సరుకులు రవాణా చేస్తుందని మోసగాడు భయపెట్టాడు. అలాగే వృద్ధురాలి పేరిట ఉన్న పార్శిల్‌లో వృద్ధురాలి ఆధార్ కార్డు, గడువు ముగిసిన పాస్‌పోర్టు, క్రెడిట్ కార్డు, 2000 అమెరికన్ డాలర్లు, అక్రమ వస్తువులు ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా వృద్ధురాలిపై మరికొన్ని ఆరోపణలు చేశాడుఆ తర్వాత వృద్ధురాలి నుంచి డబ్బులు వసూలు చేయాలనే లక్ష్యంతో మోసగాళ్లు పలు శాఖల ఉన్నతాధికారులను సంప్రదించారు. ఆడియో కాల్‌తో పాటు, ఉన్నతాధికారుల వేషధారణతో వీడియో కాల్ ద్వారా వృద్ధురాలిని సంప్రదించారు. ఆ తర్వాత అరెస్ట్ రిపోర్టుతో సహా పలు పత్రాలను బెదిరించారు. దీంతో భయపడిన వృద్ధురాలు వారి సూచనల మేరకు రూ.1.51 కోట్లను మోసగాళ్లకు పంపించింది. ఇలాంటివి దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. మీ బ్యాంకు ఏటీఎం బ్లాక్ అయ్యిందనే, లేక కేవైసీ పేరుతో ఇలా రకరకాల సాకులు చెబుతూ జనాలను నిలువునా దోచుకుంటున్నారు.ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు జరుగుతున్నాయి. అందువల్ల, ఎవరైనా మిమ్మల్ని ఈ విధంగా సంప్రదిస్తే, ఏ కారణం బ్యాంక్ ఖాతా వివరాలు, డబ్బు లావాదేవీలు వంటి వివరాలు చెప్పవద్దు. పోలీసులు, ఆదాయపన్ను అధికారులమంటూ కాల్స్ చేసిన స్పందించవద్దు.




## 'ఆప్-దా' నుంచి ఫిబ్రవరి 5న విముక్తి




**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో 'ఆప్'ను విపత్తు (ఆప్-దా)గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించినప్పటి నుంచి బీజేపీ నేతలు ఆ పదాన్ని విరివిగా వాడుతున్నారు. కేజ్రీవాల్ ఢిల్లీకి మాత్రమే కాకుండా ఆయన పార్టీకి కూడా విపత్తేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఒక చెడు రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయే అన్నీ ఆయనకు ఉన్నాయని, ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత అని విమర్శలు గుప్పించారు. శనివారంనాడిక్కడ జేఎల్ఎన్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "జుగ్గి బస్తీ ప్రధాన్ సమ్మేళన్"లో అమిత్‌షా పాల్గొన్నారు. "ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదంటూ స్లమ్ వాసుల ఆవేదన, ఆగ్రహం బీజేపీ ఆలకించింది. మీ సమస్యలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి మోదీ ముందుకు తీసుకెళ్లింది. ఆ సమస్యలన్నింటికీ ఉపశమనం మా మేనిఫెస్టిలో ఉంటుంది. బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారిటీ. 'ఆప్-దా' మేనిఫెస్టో తరహాలా ఉండదు. మేము చేసేదే చెబుతాం" అని అమిత్‌షా అన్నారు.

**ఫిబ్రవరి 5తో విపత్తు వీడుతుంది**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగే ఫిబ్రవరి 5వ తేదీతో 'ఆప్-దా' నుంచి ప్రజలకు విముక్తి లభిస్తుందని అమిత్‌షా జోస్యం చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించిన వాళ్లే (ఆప్) అవినీతి రికార్డులన్నింటినీ బద్ధలు కొట్టారని, ఢిల్లీకి 'ఆప్' ఒక విపత్తు అయితే, అరవింద్ కేజ్రీవాల్ సొంత పార్టీకి (ఆప్)కి కూడా విపత్తేనని వ్యాఖ్యానించారు.

## రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చు



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తమకు స్నేహితుడని తెలిపారు. అయితే శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన ఠాక్రేలతో బీజేపీ సంబంధం గురించి మీడియాతో దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. 'గతంలో ఉద్ధవ్ ఠాక్రే హితుడు. ఇప్పుడు రాజ్ ఠాక్రే ఒక స్నేహితుడు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు' అని అన్నారు. కాగా, అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఉద్ధవ్ ఠాక్రేను కలవడం గురించి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వివరణ ఇచ్చారు. ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడనని తెలిపారు. అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తానని అన్నారు. మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల ఆర్ఎస్ఎస్‌ను ప్రశంసించడంపై దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆయన చాలా తెలివైన వారని అన్నారు. ప్రతిపక్షాలు ప్రచారం చేసిన అబద్ధాలను ఆర్ఎస్ఎస్ ఎలా అధిగమించిందో అన్నది అనుభవజ్ఞుడైన ఆ నేత గ్రహించారని తెలిపారు. శరద్ పవార్, అజిత్ పవార్ తిరిగి కలుస్తారన్న ఊహాగానాలపై మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చని అన్నారు.

## ఈసారి పొత్తుల్లేవు, సోలోగానే పోటీ



**ముంబై:** 'ఇండియా' కూటమిలో ఉద్రికతల వేళ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి శివసేన కీలక ప్రకటన చేసింది. ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ శనివారంనాడు ప్రకటించారు. ఇదే విషయాన్ని నాగపూర్ పార్టీ చీఫ్ ప్రమోద్ మన్మోడేతో ఇప్పుడే చర్చించినట్టు చెప్పారు. "ముంబై, నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేము సొంతంగానే పోటీ చేస్తున్నాం. ఏది జరిగితే అది జరుగుతుంది. మేము మా అంతగా మేమే పోటీకి వెళ్లాలని నిశ్చయించుకున్నాం. నాగపూర్‌లో సొంతంగానే పోటీ చేస్తాం. ఉద్ధవ్ థాకరే సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడే సిటీ శివసేన చీఫ్ ప్రమోద్ మన్మోడేతో దీనిపై చర్చించా" అని మీడియాతో మాట్లాడుతూ రౌత్ చెప్పారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల కారణంగా పార్టీ కార్యకర్తలకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదని, ఆ ప్రభావం పార్టీపై, ప్రధానంగా పార్టీ ఎదుగుదలపై పడిందని రౌత్ అన్నారు. ఆ దృష్ట్యా మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిషత్, నాగపూర్ పంచాయతీ ఎన్నికల్లో సొంతంగానో పోటీ చేసి పార్టీని పటిష్టం చేయాలనుకుంటున్నట్టు చెప్పారు.

**కాంగ్రెస్‌దే బాధ్యత**

2024 సార్వత్రిక ఎన్నికల కోసం 'ఇండియా' కూటమి ఏర్పాటు చేసిన మాట నిజమని, అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత కూటమి ఒక్కసారి కూడా సమావేశం కాలేదని రౌత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి సమావేశానికి పిలుపునివ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. 'ఇండియా' కూటమి ప్రస్తుతం పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ ఇప్పుడు ప్రత్యర్థులుగా ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తలబడుతున్నాయి. దీనికితోడు కూటమిలో భాగస్వాములుగా ఉన్న అఖిలేష్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీ, మమతా బెనర్జీ టీఎంసీ బహిరంగంగానే ఢిల్లీ ఎన్నికల్లో 'ఆప్'కు మద్దతు ప్రకటించాయి.

## చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి..

## జర్నలిస్ట్‌లకు ప్రధాని మోదీ సూచన




జర్నలిస్ట్ మిత్రులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక సూచన చేశారు. ప్రస్తుతం చలికాలం దృష్ట్యా అనారోగ్యం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు హాజరయ్యేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. కారు దిగి నేరుగా జర్నలిస్ట్‌ల వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న జర్నలిస్ట్‌లతో మాట్లాడారు. ముందుగా వారందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ చలికాలంలో మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి అంటూ సలహా ఇచ్చారు. అనారోగ్యం బారిన పడకుండా తలను కప్పుకోండి అంటూ సూచించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం

-మొదటిపేజీ తరువాయి

రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు. 2021లో కర్నూలులో గ్రీన్ కో ప్రాజెక్టు ప్రారంభం అయ్యిందని, ఈ ప్రాజెక్టు ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 40 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. కాగా, శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు.

ప్రాజెక్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమి రెవెన్యూ, అటవీశాఖల మధ్య వివాదంలో ఉందని, దాన్ని పరిష్కరించేందుకే తాను వచ్చినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఆఫీసులో కూర్చుని చూడటం వేరని, ఫీల్డ్‌కి వచ్చి నేరుగా చూడటం వేరని ఉపముఖ్యమంత్రి చెప్పారు. అందుకే తానే స్వయంగా గ్రీనో కో ప్రాజెక్టు చూసేందుకు వచ్చినట్లు పవన్ చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ చేస్తున్నారని, అందుకే వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు. గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్ తయారు చేయడంలో ప్రపంచంలోనే ఇది మొదటి అతిపెద్ద ప్రాజెక్టని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదని ఆయన



చెప్పారు. ప్రాజెక్టు విషయంలో ఏ వివాదం ఉన్నా.. కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సోలార్ పవర్ రంగంలో గ్రీన్ కో కంపెనీకి అంతర్జాతీయస్థాయిలో మంచి పేరు

మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ఇంత భారీ ప్రాజెక్టును మన రాష్ట్రంలో నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరెక్కడా లేదని వెల్లడించారు.

సోలార్ పవర్ రంగంలో గ్రీన్ కో కంపెనీకి అంతర్జాతీయస్థాయిలో మంచి పేరుందని తెలిపారు. గ్రీన్ కో మన దేశంలో లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతోందని, అందులో భాగంగా మన రాష్ట్రంలో రూ.35 వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని వివరించారు. గ్రీన్ కో సోలార్ పవర్ కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

కాగా, ఈ ప్రాజెక్టు భూమి విషయంలో రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం ఏర్పడిందని తెలిపారు. ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరామని వెల్లడించారు.

భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుందని పవన్ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం కూడా తగిన సహకారం అందించాలని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు... దేశానికి కూడా మంచి పేరొస్తుందని తెలిపారు.

ఇక, సీఎస్ఆర్ నిధుల ద్వారా సంస్థ పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు

కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ భూములు ఎంతమేర అన్యాక్రాంతం అయ్యాయనే దానిపై త్వరలో డ్రైవ్ పెడతామని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి, అలాగే ఇంకా ఎంతమేర మిగిలి ఉన్నాయనే విషయాలను డ్రైవ్ ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత తానే నేరుగా ఫీల్డ్‌లోకి దిగనున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

# సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలి

-మొదటిపేజీ తరువాయి

బాధ్యత మిగిలినవారిపై ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఈ విధానం ప్రోత్సహించటానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను రేపు(ఆదివారం) విడుదల చేస్తామని అన్నారు. దీనిపై అన్నిస్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తామన్నారు. పీ4 విధానం బాగా చేసిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి సంక్రాంతి రద్దీ ఎక్కువగా ఉందని అన్నారు. సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారని చెప్పారు. రద్దీ నియంత్రించటానికి కలెక్టర్లతో మాట్లాడతానని అన్నారు. ముఖ్య నగరాలకు చేరుకున్న వారిని వారి స్వగ్రామాలకు చేరుకునేందుకు కళాశాలలు, పాఠశాలల బస్సులు ఏర్పాటు చేసే సూచనను పరిశీలిస్తామని తెలిపారు. గత సంక్రాతితో పోల్చితే చాలా వరకూ రహదారులను మెరుగుపరిచామన్నారు. వచ్చే నెలాఖరుకు మిగిలిన రహదారులు బాగుచేస్తామని చెప్పారు. ప్రజల మధ్య సత్సంబంధాలు పెంచేందుకు పండుగలు ఓ వారధిగా ఉంటాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పరంగానూ హ్యాపీ స%శీ%డే లాంటి కార్యక్రమాలు ఈ సారి గ్రామస్థాయిల్లోనూ ప్రోత్సహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పండుగ సమయంలో సొంత ఊరికి వెళ్లి అందరితో సంతోషంగా గడపాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అందుకే తాను ప్రతి సంక్రాంతికి తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళతానని చెప్పారు. ఊరికి వెళ్లి నలుగురితో కలవడాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు.

తన భార్య భువనేశ్వరి వల్లే తనకు ఇది అలవాటయిందని చెప్పారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి ఈ సంప్రదాయాన్ని మొదలుపెట్టిందని తెలిపారు. ఆ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నామని చెప్పారు. తెలుగు ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంట్లో సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆకాంక్షించారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ సమయంలో... అందరూ ఒక చోట కలవడం, మాట్లాడుకోవడం, సుఖదుఃఖాలను పంచుకోవడం ఎంతో అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. మనం ఊరిలో పండుగ చేసుకునేటప్పుడు... ఊరిలోని పేదవాడు కూడా సంతోషంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. పేదలకు చేయూతనిచ్చి వారిని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ విధానాన్ని ప్రోత్సహించేందుకే పీ4 కాన్సెప్ట్ పేపర్ ను రేపు విడుదల చేస్తున్నామని తెలిపారు. అన్ని స్థాయుల్లో దీనిపై చర్చ జరిగిన తర్వాత అమల్లోకి తెస్తామని చెప్పారు.

**అవసరమైతే ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను ఉపయోగించుకోవాలన్న సీఎం**

సంక్రాంతి శోభతో తెలుగు వారి లోగిళ్లలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఎక్కడెక్కడో ఉన్న తెలుగు వారు సంక్రాంతి వేడుకల కోసం స్వస్థలాలకు వస్తున్నారు. ముఖ్యంగా, పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఏపీకి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో ఆర్టీసీ బస్సులు సరిపోకపోతే... ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు కళాశాలలకు చెందిన బస్సులను కూడా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రయాణికులను వారి స్వస్థలాలకు చేర్చేందుకు అన్ని వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన బస్సుల సాయంతో ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపించే ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అయితే, ఫిట్ నెస్ ఉన్న బస్సుల్లోనే ప్రయాణికులను పంపించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బస్సులన్నీ ఆర్టీసీ ద్వారా నడిపి ప్రజలకు ప్రయాణ కష్టాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. చంద్రబాబు ఇవాళ మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన సూచన పట్ల ఆయన వెంటనే స్పందించి పైవిధంగా ఆదేశాలు జారీ చేశారు.

**చంద్రబాబు చిట్ చాట్ లో ముఖ్యాంశాలు...**

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు... ఈసారి మరింత ఎక్కువ పండుగ సందడి కనిపిస్తోంది.

పొరుగు రాష్ట్రాల నుంచి సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు రాష్ట్ర పరిధిలో అదనపు రవాణా సౌకర్యాలు తీసుకువస్తున్నాం.

రోడ్ల మరమ్మతుల విషయంలో చాలా వరకు మార్పు తేగలిగాం.

వచ్చే నెలాఖరు నాటికి గుంతలు లేని రహదారుల పనులు పూర్తి చేస్తాం.

దశల వారీగా అన్ని రహదారుల పనులు పూర్తి చేస్తాం... ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పిస్తాం.

రాష్ట్రంలో పెట్టుబడుల రాక ఉత్సాహాన్నిస్తోంది. గ్రీన్ ఎనర్జీలో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు గొప్ప ముందడుగు. ఒక్క క్లీన్ ఎనర్జీలోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయి.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంపై రాష్ట్రాన్ని మార్కెట్ చేసేందుకు దావోస్ పర్యటన ఉపయోగపడుతుంది.

ప్రపంచ స్థాయి సంస్థలతో నెట్‌వర్క్ అవడం ద్వారా మన దగ్గర ఉన్న అవకాశాలను అందరికీ తెలిసేలా చేయవచ్చు... తద్వారా పెట్టుబడులకు అవకాశం.

గ్రీన్ ఎనర్జీ, బయో ఫ్యూయల్స్ రంగంలో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాం.

రానున్న రోజుల్లో రాష్ట్రంలో 5 వేల ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం.

రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న బయో కంప్రెస్డ్ గ్యాస్ ద్వారా రైతులకు ఎకరానికి రూ.30 వేలు కౌలు లభిస్తుంది. తరువాత ఆ వ్యర్థాలు ఎరువులగానూ ఉపయోగపడుతాయి.

కుప్పంలో ప్రతి ఇంటికీ పీఎం సూర్యఘర్ కార్యక్రమం చేపట్టాం. రాష్ట్రమంతటా దీన్ని విస్తరిస్తాం. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి సబ్సిడీతో సూర్యఘర్ కార్యక్రమం చేపడతాం.

ఇతర వర్గాల ప్రజలకు ప్రభుత్వ పెట్టుబడితోనే పథకం అమలుకు ఆలోచన చేస్తున్నాం. పెట్టుబడి తిరిగి వచ్చే వరకు ఆ విద్యుత్‌లో కొంత భాగాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది.

?రెండు కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రూ.1.15 లక్షలు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర సబ్సిడీ పోగా మిగిలింది లబ్ధిదారులు భరించాలి.

సోలార్‌తో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కొంత కాలం ప్రభుత్వానికి ఇవ్వడం ద్వారా 100 శాతం సబ్సిడీ వచ్చేలా ప్రణాళిక రచిస్తున్నాం.

సోలార్ విద్యుత్‌తో ప్రతి ఒక్కరి ఇంట్లో ఆదాయం పొందే పైలట్ ప్రాజెక్టును ఇటీవల కుప్పంలో ప్రారంభించాం.

ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ స్వాపింగ్ విధానం ద్వారా ప్రతి ఒక్కరూ ఆదాయం పొందవచ్చు. ఇది సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అవుతుంది. కుప్పంలో దీన్ని పైలట్‌గా చేపడుతున్నాం.

గ్రామ, వార్డు సచివాలయాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటాం. మిగులు ఉద్యోగులను సంబంధిత శాఖలకు పంపుతాం

ప్రజలకు సంబంధించిన డేటా ద్వారా వారికి నేరుగా సంక్షేమ కార్యక్రమాలు, జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలు చేపడతాం.

ప్రతి ఇంటినీ జియోట్యాగ్ చేసి... ప్రతి వ్యక్తి, ప్రతి ఇల్లు యూనిట్‌గా కార్యక్రమాలు చేపడతాం.

డ్రోన్, ఏఐ, ఐఓటి, సీసీ కెమారాలు, అధార్ వంటి వాటి ద్వారా ప్రభుత్వ సేవల్లో, ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాం. ప్రజల సమాచారాన్ని రియల్‌టైంలో మానిటరింగ్, అనాలసిస్ చేయడం ద్వారా పాలన మెరుగు అవుతుంది.

వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా విధానం.

గతంలో చేపట్టిన హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు మళ్లీ నిర్వహిస్తాం. హ్యాపీ సండే, కమ్యూనిటీ ఫ్రెండ్ షిప్ వంటి కార్యక్రమాలతో ప్రజల మధ్య అనుబంధాలు, స్నేహాలు పెంచుతాం.

సెల్ ఫోన్లకు ప్రజలు బానిసల్లా మారిపోతున్నారు. లైఫ్ మరీ మెకానికల్‌గా అయిపోతుంది.

మనం ఆనందంగా ఉండడంతో పాటు పక్కవాళ్లు కూడా ఆనందంగా ఉండాలి అందులో భాగమే పీ4. పీ4 విధానంపై కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేస్తాం. ఉన్నతస్థానాల్లో ఉన్న వాళు అట్టడుగున ఉన్న వాళ్లకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

## ఐదు జిల్లాల్లో కరువు పరిస్థితులు

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడాది నెలకొన్న ఖరీఫ్ కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన కేంద్ర నుంచి సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని ఏపీ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, ఆర్పీ సిసోడియా కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను రెవిన్యూ కార్యదర్శి సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాల్లోని 54 మండలాల్లో గత ఏడాది కరువు పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో - 19మండలాలు, చిత్తూరులో - 16 మండలాలు, శ్రీ సత్య సాయిలో - 10 మండలాలు, అనంతపురంలో - 7 మండలాలు, కర్నూలులో - 2 మండలాలను ఇప్పటికే ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించారు. వాటిలో 27 తీవ్ర కరువు మండలాలు, 27 మధ్యస్థ కరువు మండలాలుగా సిసోడియా పేర్కొన్నారు.కేంద్ర కరువు మాన్యువల్ ప్రకారం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం, వర్షాభావంతో అత్యధిక డ్రైస్పెల్స్, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిశ్చర్, హైడ్రాలజీ, పంట నష్టం 33% అంతకంటే ఎక్కువ ఉన్న మండలాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కరువు ప్రాంతాలను ప్రకటించిందని వివరించారు.కరువు ప్రభావంతో పత్తి, జొన్న, వేరుశెనగ, ఎర్ర శనగలు, మొక్కజొన్న మొదలైన 14 రకాల పంటలు దెబ్బతిని ఐదు జిల్లాల్లోని 1.06లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 1.44 లక్షల మంది రైతులు నష్టపోయారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1 లక్ష మంది రైతులకు రూ.16.67 కోట్ల వ్యయంతో సుమారు 1 లక్ష మంది రైతులకు 80% సబ్సిడీపై విత్తనాలు, రూ.55.47 కోట్ల వ్యయంతో పశుగ్రాసం, పశుగ్రాస విత్తనాల సరఫరా, 60% సబ్సిడీపై , 40% సబ్సిడీపై చాఫ్ కట్టర్లు, మందుల సరఫరా వంటి ఉపశమన చర్యలు చేపట్టినట్లు కేంద్ర బృందానికి సిసోడియా వివరించారు.వ్యవసాయ శాఖ ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ. 90.62కోట్లు, రూరల్ వాటర్ సప్లై రూ. 0.78 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై రూ. 4.89 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.55.47 కోట్లు ఆర్థిక సహాయం అవసరమన్నారు.

## నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారులపై ఫోకస్

**కడప :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారులపై ఫోకస్ పెట్టింది. కొత్త ప్రాజెక్టులతో పాటుగా గతంలో అనుమతులు వచ్చిన వాటి పనుల్ని వేగవంతం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు స్పీడ్ అందుకున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పనుల్ని 2026నాటికి పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.. ఈ మేరకు పనులు కొనసాగుతున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో అమరావతి నుంచి బెంగళూరుకు కనెక్టివిటీ ఉంటుంది. విజయవాడ నుంచి వెళ్లాలంటే గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కడప మీదుగా వెళ్లొచ్చు. అలాగే గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మీదుగా బెంగళూరుకు వెళ్లొచ్చు.కేంద్రం నేషనల్ హైవేల నిర్మాణంలో భాగంగా బెంగళూరు-కడప-విజయవాడకు కొత్తగా హైవే కనెక్టివిటీ ఉండాలని భావించింది. అందుకే రెండేళ్ల క్రితం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు రూ.1930 కోట్ల అంచనాతో గ్రీన్ సిగ్నల్ రావడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ హైవేకు సంబంధించి.. విజయవాడ నుంచి బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం వరకు 113 కి.మీ జాతీయ రహదారులతో ఈ గ్రీన్ ఫీల్డ్ వేను కనెక్ట్ చేయనున్నారు. అలాగే బెంగళూరు నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లా కొడికొండ వరకు ఉన్న 73 కి.మీ కూడా జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తారు. మొత్తం 529 కిలో మీటర్ల దూరం మార్గంలో ఇప్పటికే రెండు వైపులా ఉన్న రెండు నేషనల్ హైవేల 186 కి.మీ. మినహా మరో 343 కిలోమీటర్లు పనులు చేపట్టాల్సి ఉంది.బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను 14 భాగాలుగా చేశారు. బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం నుంచి తాళ్లూరు మండలం తూర్పు గంగవరం వరకు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. బాపట్ల జిల్లాలో 10 కిలోమీటర్లు, ప్రకాశం జిల్లాలో 18.5 కిలోమీటర్లు ఈ పనులు జరుగుతున్నాయి.

## వైఎస్ అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన జగన్

-మొదటిపేజీ తరువాయి

ఏఐజీ ఆస్పత్రిలో కుటుంబసభ్యులు చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఫ్యాన్ పార్టీ శ్రేణులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయారు. కాగా, ఇవాళ (శనివారం) ఉదయం హైదరాబాద్ నుంచి పులివెందులకు మృతదేహాన్ని తరలించారు. తన సోదరుడు మరణవార్త విన్న జగన్ కుటుంబసభ్యులతో కలిసి హుటాహుటిన పులివెందులకు చేరుకున్నారు. అనంతరం అభిషేక్ రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. మరికాసేపట్లో జరగబోయే అంత్యక్రియల్లో జగన్ ఆయన సతీమణి భారతి పాల్గొననున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు అభిషేక్ మృతదేహానికి ఘననివాళులు అర్పిస్తున్నారు. పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి సహా పలువురు ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు ఇప్పటికే అభిషేక్ పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్నారు. వైసీపీ శ్రేణులు సైతం పెద్దఎత్తున చేరుకున్నారు. వైఎస్ అభిషేక్ రెడ్డి... జగన్ కు సోదరుడి వరుస అవుతారు. అభిషేక్ రెడ్డి వైసీపీ వైద్య విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. ఆయన విశాఖలో వైద్య విద్యను అభ్యసించారు. పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ కార్యకలాపాలను అభిషేక్ రెడ్డి సమన్వయం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో పులివెందుల నియోజకవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

## కేబినెట్ హెూదా ఉన్నవారికి కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్

ఏపీలోని కూటమి ప్రభుత్వం కేబినెట్ హెూదా కలిగిన వారికి తీపి కబురు చెప్పింది. కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలను పెంచాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల జీతం అందనుంది. వేతనంతో పాటు ఆఫీస్ ఫర్నీచర్ ఏర్పాటుకు వన్ టైమ్ గ్రాంట్‌ను కూడా విడుదల చేయనుంది. అలాగే వ్యక్తిగత సహాయ సిబ్బందిని నియమించుకునేందుకు అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో కేబినెట్ హెూదాలో ఉన్నవారికి నెలకు మొత్తం రూ. 4.50లక్షలు అందనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేబినెట్ ర్యాంక్ ఉన్నవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు..

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు.

**ఓబన్న చరిత్ర నేటి తరాలకు తెలియాలి..**

"1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారు... కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారు వడ్డే ఓబన్న. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. వడ్డే ఓబన్నకు ఆదర్శంగా మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం: మంత్రి నారా లోకేష్**

స్వాతంత్ర్య సమరయోధులు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతి వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహిస్తోందని చెప్పారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని గుర్తుచేసుకున్నారు. ఆయన చరిత్ర చిరస్మరణీయమన్నారు. వడ్డే ఓబన్న విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషిచేద్దామని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## కోట్లలో కోళ్ల పందేలు

**ఏలూరు :** సంక్రాంతి వచ్చిదంటే చాలు.. ఆంధ్రాలో కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. ముఖ్యంగా.. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో ఈ హంగామా పీక్స్‌లో ఉంటుంది. బరిలోని పందెం కోళ్లది గెలుపు కోసం పోరాటమైతే.. పందెం రాయుళ్లది పరువు కోసం ఆరాటం. వేలాది మంది కవ్వింపులు, కేరింతల మధ్య భీకర యుద్ధమే జరుగుతుంది. ఇదంతా.. పరువు ప్రతిష్టలకు, పౌరుష రోషాలకు సంబంధించిన రణం. అంత హీట్ ఉంటుంది కాబట్టే.. ఈ పందెం పుంజుల పందాల ముందు.. గుర్రపు పందాలు కూడా బలాదూర్ అంటారు.అయితే.. కోడి పందాలంటే.. బరిలో రెండు పుంజులు పోట్లాడటం కాదు. వేల కోట్లు చేతులు మారడం కూడా! ఎస్.. కొబ్బరి తోటల్లో జరిగే ఈ కోళ్ల యుద్ధాన్ని చూసి.. జబ్బలు, తొడలు చరుచుకునే పందెంరాయుళ్లు ఎందరో ఉన్నారు. గల్లా పెట్టెల్లోని.. నోట్ల కట్టలు.. కట్టలు తెంచుకొని బరుల్లోకి వచ్చేస్తాయి. కత్తి కట్టిన కోడి.. అవతలి పుంజును పడగొట్టిన ప్రతిసారీ.. పందెంరాయుళ్ల చేతులు మీసాల్ని మెలేస్తాయి. ప్రతి పందెం రౌండ్‌కి.. నోట్లు వర్షంలా కురుస్తాయి.సంక్రాంతి కోడి పందాలంటే.. పుంజుల పౌరుషాలే కాదు.. చేతులు మారే కోట్ల కట్టలు కూడా! ఓ పందెం దెబ్బకు ఒకరు గరీబుగా మారిపోతే.. మరో పందెంలో.. గరీబే గద్దెనెక్కుతాడు. బరిలో దిగాక కోడి తేడా కొడితే.. జీవితాలే తారుమారైపోతాయి. దెబ్బకు అదృష్ట రేఖ.. దురదృష్టరేఖగా మారిపోతుంది. ఇవన్నీ తెలిసే.. పందెంరాయుళ్లు తొడగట్టి మరీ కొబ్బరితోటల్లోకి వెళ్తారు. తమ పుంజుని బరిలోకి దించుతారు. కొందరైతే.. ఆస్తుల్ని అమ్ముకొని మరీ పందాలు కాస్తారు. మెడలో పులి గోరు చైన్లు, వేళ్ల నిండా ఉంగరాలు, చేతులకు బ్రాస్‌లెట్లతో వచ్చినోళ్లు కూడా.. చివరికి ఒట్టి చేతులతో వెనుదిరుగుతారు. అయినాసరే.. సంక్రాంతి కోడి పందాలకు ఉండే క్రేజే వేరు. ఆంధ్రాలో అదో సంప్రదాయం. అంతకుమించిన సంబరం. అందుకే.. సంక్రాంతి సమయానికి.. అంతా ఊళ్లలో వాలిపోతారు. పందెం బరుల్లో దిగిపోతారు.ఆంధ్రాలో సంక్రాంతి కోడి పందాల్లో పాల్గొనడం.. అంత చిన్న విషయం ఏమీ కాదు. జేబులో వందో వెయ్యో పెట్టుకొని వెళితే.. అక్కడ పందెం కోడి కాదు కదా.. పందాలు చూస్తూ తినేందుకు చికెన్ పకోడీ కూడా రాదు. పందెంలో పుంజుని దించాలంటే.. ఏకంగా డబ్బు సంచులే తీసుకెళ్లాలి. బరుల్ని ఏర్పాటు చేసే చోటుని బట్టి.. పందెం బీటు మారుతుంటుంది. ఒక్కో కోడి పందెం 5 వేల నుంచి మొదలై.. 5 లక్షలు, 10 లక్షల దాకా ఉంటుంది. కేవలం.. ఆంధ్రా వాళ్లే కాదు.. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా పందెం రాయుళ్లు డబ్బు సంచులతో వచ్చి మరీ బరుల్లో తొడగొడతారు. వాళ్లకు తగ్గట్లుగా.. అదృష్టం కలిసొచ్చి.. వాళ్ల పుంజు కూడా బరిలో తొడగొడితే.. మరో 2, 3 డబ్బు సంచులతో ఊరెళ్తారు. లేకపోతే.. తెచ్చింది కూడా పోగొట్టుకొని.. వట్టి చేతులతో వెనుదిరుగుతారు.కొన్నాళ్ల క్రితం వరకు.. ఏపీలో కోడి పందాలంటే.. వేలు, లక్షల్లోనే జరిగేవి. కానీ.. ఇప్పుడు లక్షల్లో పందెం కాయడం కామనైపోయింది. కొన్ని చోట్ల.. అరుదైన పుంజులపై కోటి రూపాయల పందెం కూడా నడుస్తోంది. ఈ స్థాయిలో పందాలు నిర్వహిస్తున్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయ్. ఇదంతా.. జస్ట్ వారం గ్యాప్‌లోనే. సాధారణంగానే.. గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలపై దాదాపు 3 వేల కోట్లకు పైనే చేతులు మారతాయనే లెక్కలున్నాయ్. ఈసారి.. ఆ బెట్టింగ్‌లు 6 వేల కోట్ల దాకా వెళ్లొచ్చనే అంచనాలున్నాయి.కొన్ని క్షణాల్లోనే తేలిపోయే కోడి పందాల కోసం.. కోట్లు తగలేయడమేంటి? వేల కోట్ల పందాలు కాయడమేంటనే వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ.. అక్కడ సీన్ మరోలా ఉంటుంది. కోడి పందాల్లో పాల్గొనడం దగ్గర్నుంచి.. పందెంలో పుంజుని గెలిపించుకోవడం దాకా.. ప్రతి సీన్ ప్రతిష్ఠాత్మకమే. అందుకే.. లక్షలు, కోట్లలోకి వెళ్లిపోతాయ్ పందాలు. చివరికి.. విదేశాల్లో సెటిలైనోళ్లు కూడా సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చి పందాలు కాస్తుంటారంటే.. పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొన్ని నిమిషాల్లోనే.. లక్షలు ఆవిరైపోతున్నా అస్సలు తగ్గరు. బ్యాంక్ బ్యాలెన్స్ ఖాళీ అయ్యే దాకా.. బరి నుంచి కదలరు.ఇప్పటికే.. ఏపీలో కోళ్ల పందాల కోసం భారీ స్థాయిలో బరులు సిద్ధమైపోయాయి. పందెం కోళ్లు కూడా సంక్రాంతి సమరానికి సై అంటే సై అంటున్నాయి. వేల కోట్ల రూపాయలు.. చేతులు మారేందుకు రెడీగా ఉన్నాయి.

## సంపాదకీయం

# నైపుణ్య యువతే రేపటి భవిత!

దేశ ఘన చరిత్రను మార్చి రాయగలిగేది విద్యావేత్తలు మాత్రమే. దేశ, ప్రపంచ దశ దిశలకు మార్చగలిగే సామర్థ్యం విద్యావేత్తలతో ఉంటుంది. రేపటి సమాజ స్థితిగతులను నిర్ణయించే శక్తియుక్తులు నేటి విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులకు మాత్రమే ఉంటుందని గత చరిత్ర ఏకరువు పెడుతున్నది. ప్రతి విద్యావంతుడు ఓ మహత్తర శక్తి అవుతాడు. మేధావి ఒక వ్యాప్తి కాదు, మేధో వ్యవస్థ. సమాజ గతిని మార్చగలిగే ధీరుడు విద్యావేత్త. విద్య లేని వాడు వింత పశువు అన్నారు పెద్దలు. కత్తి కన్న కలం గొప్పది దిగని కూజా విన్నాం. దేశాభివృద్ధిని విద్యావంతుల సంఖ్యతో ప్రమాణీకరించడం పరిపాటి అయ్యింది. వ్యక్తి, కుటుంబ, దేశ ప్రగతికి బాటలు వేయగలిగేది విద్య మాత్రమే. విద్యతో వివేకం తోడైతే ప్రపంచం మనకు సలాం కొడుతుంది. బుద్ధిలేని నిరక్షరాస్యుడి కన్న అనైతిక విద్యావంతుడు అతి ప్రమాదకరం. స్వతంత్ర భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఏఐసిటిఈ, ఐఐఎస్సి యూజిసి, వయోజన విద్య లాంటివి నెలకొల్పి దేశ యువతను అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి చక్కటి మార్గాన్ని వేశారు. ఒక బాలిక లేదా యువతి ఒక తరగతి ఎక్కువగా చదివితే ఆవిడ భవిష్యత్తు ఆదాయం 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొనబడింది. మహిళ/బాలికల నిర్భంధ ఉచిత విద్యకు పెద్ద పీట వేసిన నాయకుల దార్శనికత కొనియాడదగింది. చదువు, నైపుణ్యాల ద్వారానే దేశ సంస్కృతి వారసత్వాలు వెలుగొందుతాయి నమ్మిన మేధావులు మనదేశంలో అనేకులు ఉన్నారు. విద్య ప్రయోజనాలలో వ్యక్తిత్వం వికాసం, ఆకర్షణీయ ఉద్యోగం, సమాజాన్ని జాగృత పరచడం, పేదరికాణి తరిమేయడం, అసమానతలను తొలగించడం, నాణ్యమైన జీవితాన్ని గడపడం, మానవీయ విలువలను జీర్ణించుకోవడం, సమాజంలో గౌరవాన్ని పొందడం, కుటుంబ అభివృద్ధికి దోహదపడడం, చక్కటి జీవనశైలిని పాటించడం, ఆలోచనల్లో విస్తృతి కలగడం, సంభాషనాచాతుర్యం, నాయకత్వ లక్షణాలు అలవడడం, శారీరక మానసిక సమతుల్యత సాధించడం, సన్మార్గంలో నడుస్తూ ప్రజలకు దిశ నిర్దేశనం చేయడం, సద్గుణాలను ఆకలింపు చేసుకోవడం, నైపుణ్యాలను వంటపట్టించుకోవడం, సరైన ప్రశ్నలకు ధీటైన సమాధానాలు ఇవ్వగలగడం, తార్కిక విశ్లేషణలు చేయగలగడం, ఆర్థిక ప్రగతి, సామాజిక చైతన్యం, సాంకేతిక విప్లవం, దేశాభివృద్ధిని కాంక్షించడం లాంటివి అనేకం ఉన్నాయి. విద్యార్థి కేంద్రిత విద్య లేదా స్టూడెంట్ సెంట్రిక్ ఎడ్యుకేషన్ ప్రాధాన్యతను ప్రచారం చేయడం, సృజనశీలతను ఆహ్వానించడం, విలక్షణ ఆలోచనలకు ఊతం ఇవ్వడం, సమ్మిళిత విద్యా విధానానికి పునాదులు వేయడం, నైపుణ్యాల పెంపుకు పట్టం కట్టడం, వ్యక్తిని మహత్తర శక్తిగా మార్చగలగడం నేటి విద్యా విధానానికి ఊపిరి కావాలి. విషయ పరిజ్ఞానానికి నైపుణ్యం తోడైతేనే వ్యక్తి ప్రతిభ దేశానికి దోహదపడుతుంది. నైపుణ్యం లేని విద్య సువాసన లేని పువ్వులాంటిదే అని గమనించి నేటి యువత విద్య, నైపుణ్యాలను సమాంతరంగా ఒట్టపట్టించుకోవాలి. జాతీయ విద్యా దినోత్సవ వేదికగా విద్య ప్రాధాన్యాన్ని వివరించే సదస్సులు/కార్యశాలలు, కమ్యూనిటీ కార్యక్రమాలు, రీడించ్ హాబిట్‌ను పెంచడం, విద్యావేత్తలను గుర్తించడం, విద్యలో రాణించిన యువతను సన్మానించడం, విద్యార్థులకు విద్య ప్రాధాన్య అంశాల్లో పోటీలు నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించవచ్చు. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో భారత ప్రభుత్వం విద్యా ప్రాధాన్యాన్ని గుర్తించి సర్వశిక్షా అభియాన్, డిజిటల్ ఇండియా ఇనిషియేటివ్, నూతన విద్యా విధానం-2000 లాంటి పలు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారు. నేడు భారత్‌లో అక్షరాస్యత రేడు 77.7 శాతం మాత్రమే ఉన్నది. మన దేశంలో అక్షరాస్యత రేటు కేరళలో అత్యధికంగా 96.9 శాతం, అత్యల్పంగా బీహార్‌లో 61.8 శాతం నమోదు అవుతున్నది. తెలంగాణలో 72.8 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 66.8 శాతం అక్షరాస్యత రేటు నమోదైంది. గ్రామీణ భారతంలో 73.5 శాతం, పట్టణ ప్రాంతాల్లో 87.7 శాతం అక్షరాస్యత నమోదు అవుతుండగా, పురుషుల్లో 84.7 శాతం, మహిళల్లో 70.3 శాతం నమోదు అవుతున్నది. ప్రపంచంలో 3వ అతి పెద్ద విద్యా వ్యవస్థ కలిగిన భారతంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 459 రాష్ట్ర యూనివర్సిటీలు, 126 డీమ్డ్ యూనివర్సిటీలు, 430 ప్రైవేట్ యూనివర్సిటీలు, 1.5 మిలియన్ల పాఠశాలలు ఉన్నాయి. పాఠశాల విద్యను 260 మిలియన్లు అభ్యసిస్తున్నారు. భారత ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 28.4 శాతంగా నమోదు అవుతున్నది. ప్రతి లక్ష జనాభాకు బీహార్‌లో 7 కళాశాలలు, తెలంగాణలో 59 కళాశాలలు ఉండగా దేశంలో సగటున 28 కళాశాలలు ఉన్నాయి. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి అమెరికాలో 13:1, చైనాలో 20:1 ఉండగా భారత్‌లో మాత్రం 30:1గా ఉన్నది. దేశంలో 30 శాతం కళాశాలలు మాత్రమే గుర్తింపు పొందగా, 45 శాతం యూనివర్సిటీలు మాత్రమే గ్రేడ్స్ పొందాయి. ప్రపంచ అత్యుత్తమ 1000 యూనివర్సిటీల్లో భారత్‌కు చెందిన 91 యూనివర్సిటీలు మాత్రమే ఉండడం విచారకరం. భారత్‌లో విద్యా వ్యవస్థ కొంత వరకు గాడి తప్పినట్లు, నాణ్యతలకు తిలోదకాలిస్తూ, నైపుణ్య విద్యను గంగలో కలుపుతూ యువభారతం నిరుద్యోగంతో అసహనాన్ని వ్యక్తం చేస్తున్నది. గుణాత్మక విద్యను త్యాగం చేస్తూ పరిమాణాత్మక మెరుపులకే మురిసి పోతున్న భారతీయ విద్యా వ్యవస్థను పట్టాలపైకి తీసుకురావలసిన సమయం ఆసన్నమైంది. యువ భారతానికి డిజిటల్ మెరుగులు దిద్ది, నైపుణ్య బుద్ధులు నేర్పి అంతర్జాతీయ స్థాయి టెక్నోక్రేట్స్, సైంటిస్టులు, అధ్యాపకులు, పలురంగాల్లో శాసించగల మేధావులను తయారు చేసే నూతన గుణాత్మక విద్య విధానం కావాలని, ప్రభుత్వాలు ఆ దిశలో పటిష్ట అడుగులు వేయాలని కోరుకుందాం. అందరికీ జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# సాహితీ సూరీడు అలిశెట్టి ప్రభాకరుడు



అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న మహాకవి కాళోజి మాటలు, శ్రీశ్రీ తరువాత అంత ఎక్కువగా 'కోట్' అయిన కవిత్వాన్ని సొంతం చేసుకున్న అలిశెట్టి ప్రభాకర్ కలం నుండి జాలువారి,హృదయాలను కదిలించే కవితాక్షరాలకు సరిగ్గా సరిపోతాయి. అలిశెట్టి ప్రభాకర్ అనేది నిజానికి వ్యక్తి పేరు కాదు. అగ్ని జ్వాలా మయమైన కవితా శక్తి పేరు. ...ఉప్పొంగే భావావేశానికి మామూలుగా కవులు అక్షరాలను అద్దితే, అలిశెట్టి కవితకు తన చెమటను, ఆపై రక్తాన్ని అద్దాడు. ఊపిరిని ఫణంగా పెట్టి అక్షరానికి ప్రాణ ప్రతిష్ట చేశాడు. సామాజిక సమస్యలపై కలంతో పోరాడి, తన పోరాట మాధ్యమం కవిత్వమే అని భావించి, కెమెరా కన్ను...కుంచె గన్ను...కవాతు పెన్నుల ఏకీకరణతో, కవిత కోసమే బతికాడు. కవిత కోసమే ప్రాణాలిచ్చాడు. కుటుంబ పోషణార్థం ఫోటోగ్రఫీ వృత్తిని ఎంచుకున్నప్పటికీ, తాను జీవించ డానికి కవిత్వాన్నే ఆహారంగా తీసుకుని, మరణానికి భయపడక, పరిస్థితులలో రాజీ పడలేక, ఆశయాల కోసం దేహాన్నే ఫణంగా పెట్టి అమరుడైనాడు అలిశెట్టి. అలిశెట్టి కవిత్వం ఒక్కసారి చదివితే చాలు, నిద్రాణంగా ఉన్నవాణ్ని సైతం నినాదమై మేల్కొల్పుతుంది. అలిశెట్టి ప్రభాకర్ నేటి జిల్లా కేంద్రమైన జగిత్యాలలో 1956 జనవరి 12 న పుట్టాడు. అలిశెట్టికి ఏడుగురు అక్కా చెల్లెళ్ళు, ఇద్దరు అన్నదమ్ముళ్ళు గల పెద్ద కుటుంబంలో జన్మించగా, తండ్రి ఆకస్మికంగా మరణంతో 11 ఏళ్ల వయసులో ప్రభాకర్ కుటుంబ పోషణ బాధ్యతలు స్వీకరించాడు. ఆదర్శాలకు అనుగుణంగా పేదరాలయిన 'భాగ్యం' ను పెళ్ళి చేసుకొన్నారు. జీవిక కోసమే తప్పా, ఏనాడు సంపాదన కొరకు ఆరాటపడని మనిషి. తన కళ ప్రజల కోసమే అని చివరి వరకు నమ్మాడు. చిత్రకారుడిగా, ఫోటో గ్రాఫర్‌గా వృత్తి జీవితాన్ని కొనసాగిస్తూనే, కవిగా ఎదిగాడు. జగిత్యాల, కరీంనగర్, ఆపై1982 లో హైదరాబాదుకు మకాం మార్చాడు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ళ పాటు సీరియల్‌గా, సిటీ లైఫ్ పేరుతో హైదరాబాద్ నగరం కవితా వస్తువు గా, మినీ కవిత్వం రాశాడు. తన కవిత్వంతో పాఠకుల్లో ఆలోచనాదృక్పథాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన అతి కొద్ది మంది కవుల్లో అలిశెట్టి ఒకడు. క్షయ బారిన పడి 1993 జనవరి 12న మరణించాడు. ఆయన మొదట చిత్రకారుడిగా జీవితాన్ని ప్రారంభించాడు. ప్రారంభంలో పత్రికలకు పండుగలు, ప్రకృతి, సినీనటుల బొమ్మలు వేసేవాడు. సిరిసిల్లలో రాం ఫోటో స్టూడియోలో ఫోటోగ్రఫీ నేర్చుకొని, 1975 లో జగిత్యాలలోని సొంత ఇంట్లో "పూర్ణిమ" స్టూడియో ప్రారంభించాడు. కరీంనగర్‌లో స్టూడియో "శిల్పి" (1979), హైదరాబాద్లో స్టూడియో "చిత్రలేఖ" (1983) పేర్లతోనూ స్టూడియోలు నడిపి ఫోటో గ్రాఫర్‌గా జీవితాన్ని గడిపాడు. జగిత్యాలలో "సాహితీ మిత్ర దీప్తి సంస్థ" పరిచయంతో కవిత్వ రంగంలో ప్రవేశించాడు. పేదరికం, ఆకలితో సహవాసం చేయడాన్ని అలవాటు చేసుకున్నాడు. నిరుద్యోగం, నగర జీవితం గురించి కవితలు అల్లాడు. మెజారిటీ ప్రజల బాధలూ, గాధలే తన కవిత్వానికి ముడి సరుకని చెప్పుకున్నాడు. 'గొర్రె మందతో నడిచేకంటే.. చీమల బారులో చేరితే మేలు' అనే భావించాడు. 1974లో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వచ్చిన పరిష్కారం అచ్చులో కనిపించిన అలిశెట్టి మొదటి కవిత. ఎర్ర పావురాలు (1978) అచ్చైన ఆయన మొదటి కవితా సంకలనం. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ళ పాటు సీరియల్‌గా "సిటీ లైఫ్" పేరుతో హైదరాబాద్ నగరంపై రాసిన "మినీ కవితల"తో ప్రఖ్యాతి పొందాడు. సామాజిక చైతన్యమే ధ్యేయంగా కవిత్వం రాశాడు. ఎర్ర పావురాలు (1978), మంటల జెండాలు (1979), చురకలు (1981), రక్త రేఖ (1985), ఎన్నికల ఎండమావి (1989), సంక్షోభ గీతం (1990), సిటీ లైఫ్ (1992), తదితర ప్రసిద్ధ కవితలు అచ్చులో వచ్చాయి. తను శవమై../ఒకరికి వశమై.../తనువు పుండై.../ఒకడికి పండై../ఎప్పుడూ ఎడారై.../ఎందరికో ఒయాసిస్సై..'లో ఉన్నవి మొత్తం పన్నెండు పదాలే. సెక్స్ వర్కర్ల దయనీయ స్థితి గురించి రాసిన అలిశెట్టి కవిత అల్ప పదాలలో అనల్ప భావాలను అద్దుకుని, సుప్రసిద్ధమైనది. వేశ్యల గురించి ప్రస్తావన వచ్చిన అనేక సందర్భాలలో అనేక మందిచే ఉదహరింపబడిన కవిత. హృదయ త్రాసు కవిత ఆయనకు కవిగా మంచి పేరు తెచ్చినదే. ఉదహరింపు కవితలో ... ప్రతిభలేకపోతే జీవితం వ్యర్థం అని, సాధన చేస్తేనే బండ శిల్పంగా మారుతుందని, కాలానికి వదిలేయకుండా ప్రయత్నం చేయాలని, చిన్న కవితలో ఎంతో అందంగా చెప్పాడు ప్రభాకర్. జీవితం అనే మినీ కవితలో మనిషి ప్రకృతిని చూసి ఎంతో నేర్చుకోవలసినది ఉందంటాడు. చిన్న విత్తనం నుంచి బయటకు వచ్చిన మొక్క, మానుగా మారి కొమ్మలు, రెమ్మలతో శాఖోపశాఖలుగా విస్తరిస్తుంది. ఆకాశం అంత ఎత్తును చూస్తుంది. అంతేకాదు, తాను సమాజానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆశ్రయించినవారికి నీడ ఇస్తుంది. సమాజంలో పుట్టిన వ్యక్తి కూడా స్వార్థ చింతన మానుకుని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుని తనకు, తన కుటుంబానికే కాక సమాజానికి ఉపయోగపడాలి అనే సందేశాన్ని ఎంతో తేలికైన మాటలతో, . జీవితంలో నిరాశావాదానికి చోటులేదని,వృక్షం స్వయంకృషికి ప్రతీక అని వివరించాడు.

అలిశెట్టి కవిత 'రక్తరేఖ'లో ...

"నువ్వు ఉరిమి చూసినప్పుడు<br>
ఊరంతా పాలేర్లే<br>
వాళ్ళే<br>
ఊరినించి తరిమికొడితే<br>
నీ బ్రతుకంతా పల్లేర్లే"

అంటూ భూస్వాములను హెచ్చరించడం, అలాగే.."పుస్తకం లోంచి దులిపేసిన అక్షరాల్లా లక్షకి లక్షలు దేశమంతా నిరుద్యోగుల్కె నిండుకున్నారు" అంటూ నిరుద్యోగం గురించి, తన కవిత్వంలో ముక్కు సూటిగా, పదునుగా, ఘాటుగా, విమర్శించిన భావావేశపు తీరు తెలుగులో%-%కవిత్వంలో బహు అరుదు.

""జలగాలు' 'బ్రహ్మ'జెముళ్ళూ<br>
అవకాశవాది 'రూలుకర్రా'<br>
'ఆరణాల కూలీ'<br>
'పునాది'లేని 'భవనం' నాచారం 'సన్యాసులూ '<br>
అంతర్గత కలహాలు, తరుచూ సీఎంల మార్పులు...<br>
ముఖ్యమంత్రులు ఎవరైనా,<br>
అక్షరాలా అరాచకంలో మార్పుండదు" అని చెపుతూ, కాసు, జలగం, అంజయ్య, భవనం, చెన్నారెడ్డి, ఎన్టీఆర్, నాదెండ్ల ఇలా ఆనాటి ముఖ్యమంత్రుల తీరు పైనా పెన్నును గురి పెట్టాడు. జగిత్యాల్లో ఉన్న సమయంలో అలిశెట్టి కవితలు రాయడం, పోస్టు చెయ్యడమే ప్రధాన కార్యక్రమంగా చేసుకున్నాడు. తాను అనుభవించిన పేదరికం, దగ్గర నుండి చూసిన అణగారిన వర్గాల బ్రతుకు వెతలకు కల్పించిన అక్షర రూపాలు సమ కాలీన కవులపై తీవ్ర ప్రభావం చూపాయి. మార్గ నిర్దేశనం చేశాయి. తన కవిత్వంలో మహిళల పట్ల ప్రేమ, ఆర్తిని కలగలిపడంతో పాటు, దళిత, ముస్లిం, చేనేత, గౌడ బతుకుల వెతలను, రైతు, కార్మికుడు, విద్యార్థి, ఇలా అందరి సమస్యలను కవితా అంశాలుగా చేసుకున్నాడు. గాడి తప్పుతున్న సమాజాన్ని, అడుగంటుతున్న మానవీయ విలువల్ని హృదయంతో చూసి, రక్తం రంగరించి రాశాడు. కవిత్వమంటే ఏమిటో తాను 1978లో ప్రకటించిన తొలి కవితా సంకనం 'ఎర్రపావురాలు'లో

"నా గుప్పిట్లో<br>
మండుతున్న<br>
ఎన్నో గుండెలు<br>
ఒక్కొక్కదాన్లో<br>
దూరి, వాటిని చీరి,<br>
రక్తాశ్రువులు ఏరి<br>
పరిశీలిస్తాను నేను" అన్నాడు.

కుంచెని, కెమెరా లెన్సుని, కలాన్ని ఏకం చేసి తెలుగు కవితకు పుష్టి చేకూర్చాడు. రెండున్నర దశాబ్దాల కింద శరీర్రాన్ని త్యజించినా, ఆయన కవిత్వం మాత్రం గోడలపై నినాదాలై, వ్యాసాలకు మొదలు తుదలై, ప్రజల నోటి నుడికారమై నిరంతరం స్ఫురణకు వస్తూనే ఉంది. సమాజ మార్పుని ఆకాంక్షిస్తూ పేదరికానికి బలైన కవి. 'మరణం నా చివరి చరణం' కాదని, సమరమే తన అంతిమ చిరునామా అని ప్రకటించాడు. అందుకేనేమో ఈ అరుదైన కవి అలిశెట్టి పుట్టిన, గిట్టిన తేదీలు ఒకటే అయి, మళ్లీ మళ్లీ పుడుతూ సమాజ పరిస్థితులపై తాను రాసిన కవితల ద్వారా సమరం సాగిస్తూనే ఉన్నాడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా కొనసాగుతూనే ఉన్నాడు.

# తొలి ఎలక్ట్రానిక్ మాస్ మాధ్యమం



రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు "మార్కోనీ" కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. ఒకరోజు అర్థరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మద్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే. వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మద్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మద్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %బూబూ% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు. 1908 జనవరి 22న చాలా దూర ప్రాంతాలకు రేడియో సందేశాలను ఈఫిల్ టవర్ నుండి మొట్టమొదటిసారి ప్రసారం చేశారు. మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచం లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోను సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతోంది. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశ వ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92%, మొత్తం జనాభాలో 99.19%కి చేరు కుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగు తున్నాయి.

# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం

**గుంతకల్లు టౌన్ ప్రజా జ్యోతి :** అభివృద్ధి సంక్షేమం విజయనన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. మండల పరిధిలోని కసాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా సిసి రోడ్లను, మినీ గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పంచాయతీలకు నిధులు లేక అధికారి సర్పంచ్ లే విజయవాడలో ధర్నా చేశారంటే జగన్ ప్రభుత్వ వైఫల్యం తేటతెల్లమవుతుందన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు జరగాలంటే కాంట్రాక్టర్లకు బిల్లు రావు అనే భయంతో ఐదు సంవత్సరాలుగా ఏ అభివృద్ధి జరగలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం సాధ్యంలో పనులు మొదలైన 50 రోజుల్లోపు బిల్లులు చెల్లించడం తో పనులు చేయించడానికి అందరూ ముందుకు వస్తున్నారు అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై ప్రతిపక్ష నాయకులు స్వపక్ష నాయకులు అనేక వదంతులు పుట్టించిన వాటిని నమ్మకుండా గుమ్మనూరు జయరాం వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సుప్రసిద్ధ




పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని మాస్టర్ ప్లాన్ అమలయ్యేలా చేసి నూరు గదులు నిర్మించి భక్తుల సౌకర్యాలను పెంచడం తాను లక్ష్యంగా చేసుకున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మెంబర్ కదిరప్ప జనసేన పార్టీ నాయకుడు వాసగిరి మణికంఠ, టిడిపి నాయకులు, కసాపురం దేవేంద్ర,బండారు ఆనంద్, కృష్ణారెడ్డి, ఈవో ఆర్ డి నాగేంద్ర, ఏపీవో కృష్ణమూర్తి, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని కలసిన వన గొంది విజయలక్ష్మి

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల వ్యవహారాలు ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వనగొంది విజయలక్ష్మి, భారత ఆహార భద్రతా మండలి ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ మరియు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగంది విజయలక్ష్మి తెనాలిలో ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల వ్యవహారాలు ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి విజయవాడలో ఎఫ్సీఐ హెడ్ క్వార్టర్స్ లో మీటింగ్ జరిగిన విషయం గురించి. మీటింగ్లో గుంతకల్ ఎఫ్సీఐ గోడన్లని స్టేట్ వాళ్ళు గోడలను ఉపయోగించుకుంటే దాదాపు 2000 మందికి జీవనోపాధి దొరుకుతుంది అనే విషయాన్ని వాళ్ళ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది దానికి వారు స్పందించి ఎఫ్సీఐ జనరల్ మేనేజర్ గారు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి గోడలను... ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ %ఖీజ× +వీ% ఇవ్వడానికి మేము రెడీ అని మాకు లెటర్ ద్వారా అందించడం జరిగింది... మేము విజయవాడ బయలుదేరి తెనాలిలో ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని కలిసి ఈ విషయాలన్నీ వివరించడం జరిగింది... ఎఫ్సీఐ జనరల్ మేనేజర్ ఇచ్చిన లెటర్ ని వారు అందజేసి మీరు వెంటనే స్పందించి.. మీరు స్టేట్ సివిల్ సప్లై వాళ్లు భారత ఆహార భద్రత సంస్థ వారి గోడన్లని %ఖీజ× +ూఔఇజుచీ% లని ఉపయోగించుకోవాలని తద్వారా ప్రభుత్వానికి ఆర్థికపరంగా చాలా డబ్బులు ప్రభుత్వానికి మిగులుతాయి కావున స్టేట్ సివిల్ సప్లై వాళ్లు ఎఫ్సీఐ గోడల్ని ఉపయోగించుకోవాలని దాని నుండి ఇటు కేంద్ర ప్రభుత్వనికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వనీ నష్టం కలగ కుండా ఉంటుందని వివరించి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి ఎఫ్సీఐ నుండి ఒక.. వినతి పత్రాన్ని వారికి అందించడం జరిగింది దానికి వారు సానుకూలంగా స్పందించి దీనిపైన సమీక్ష చేస్తామని.. దీనికి మేము న్యాయం చేస్తామని వారు మనకి చెప్పడం జరిగింది.



# పిఎం సూర్య ఘర్ యోజన తో బహుళ ప్రయోజనాలు

**ఎంపిడిఓ మీసాల మన్మథ రావు**

**పొందూరు ,జనవరి 11 ,ప్రజా జ్యోతి న్యూస్:** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని ఎంపిడిఓ మీసాల మన్మథ రావు అన్నారు. పొందూరు మండలం తో లాపి గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి గ్రామస్తులకు ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీ తో ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం ద్వారా కరెంట్ బిల్లు ను తగ్గించుకోవచ్చునని సూచించారు. విద్యుత్ బిల్లుల మీద ఒక కిలో వాట్ 120 యూనిట్ల కు రూ. 1000 రూపాయలు వస్తుండగా సోలార్ ఏర్పాటు చేసిన తరువాత వచ్చే బిల్లు రూ. 338 మాత్రమే ఏడాదికి 8000 రూపాయల వరకు పొదుపు చేసుకోవచ్చునని సూచించారు. ఇంటి పై కప్పు పై కనీసం 10 చ.కి.మీ లేదా 100 చ. అ. స్థలంలో 1 కె డబల్యు.పి సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు




చేసుకోవచ్చునని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్ధన రావు , ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాక్షాత్తు వైకుంఠని తలపించిన లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయం






**గుంతకల్లు జనవరి 11 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** కసాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకుని సాక్షాత్తు వైకుంఠంలో స్వామి వారిని దర్శించుకున్నంత ఆనందం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కలిగిందని భక్తులు పేర్కొన్నారు.శనివారం కూడా వైకుంఠ నాథుడని దర్శించుకోవడానికి గుంతకల్లు మాజీ మున్సిపల్ చైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు, తాసిల్దార్ రమాదేవి,డాక్టర్ శివాని స్వామి అమ్మవారిని దర్శించడం జరిగినది. అనంతరం మాజీ చైర్మన్ రామలింగప్ప మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మందిరం చాలా బాగుందని చుట్టూ ఉన్న ఉపాయాలు విగ్రహాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. దేవస్థానం లో స్వామి అమ్మవారి మూర్తులు విగ్రహాలు ఎంతో తేజస్సువంతంగా ఉన్నారు.మనసుకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అలాగే అన్నదానం గొప్ప సంకల్పమని ఒకపక్క ఆలయం మరోపక్క అన్నదానం చేయటం తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు వారి మంచి మనసుకు నిదర్శనం అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది. డాక్టర్ శివాని మాట్లాడుతూ దేవాలయం చాలా బాగుందని విగ్రహాలు శిల్ప సౌందర్యం ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తాయని అన్నారు. తలారి పరుశురాముడు మాట్లాడుతూ ద్వాదశి రోజున కూడా అని కూడా పెద్ద సంఖ్యలో భక్తులకు రావడం చాలా సంతోషంగా ఉందని

ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహా వైభవంగా కనుల పండుగగా జరిగిన మోక్షద్వారం గడప దర్శనం మరియు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వేడుకల్లో పట్టణ పల్లె ప్రజలతో



పాటు కర్నూల్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వేలాదిమంది పాల్గొన్న భక్తులకు ప్రజలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణ మల్లి అంజి రంగస్వామి ఆలయ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మనసులో చోటు తగ్గించుకున్న మాజీమార్కెట్ యాడ్ చైర్మన్ పెమ్మకచెన్నకేశవరెడ్డి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** అనంతపురం జిల్లా పామిడి పట్టణంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి అన్నకి గుర్తించి జిల్లా కమిటీలో చోటు దక్కడానికి కృషి చేసిన గుంతకల్ ఎక్స్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి అన్నకి చెన్నకేశవరెడ్డి అభిమానులు కృతజ్ఞలు తెలుపుతున్నారు



## పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పుడు గుర్తుంచుకునే మనసున్న మహారాజుమాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి రెడ్డమ్మ కి గుర్తించి జగన్మోహన్ రెడ్డి జిల్లా కమిటీలో చోటిచ్చారు గుంతకల్ నియోజవర్గం లోనే నైరుతి రెడ్డమ్మ గఅభిమానులు కృతజ్ఞలు తెలుపుతున్నారు వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి



## శ్రీ వడ్డే ఓవన్న జయంతి వెంకట శివుడు యాదవ్





**ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణం నందు శ్రీ వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా వారి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారు కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారు వడ్డే ఓబన్న ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా ప్రభుత్వం నిర్వహిస్తుంది బీసీ ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను స్మరించుకుందాం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు %ఎ.న% చౌదరి టైలర్ భాష ప్రతాప్ చికెన్ శ్రీన వడ్డెర సంఘం నాయకులు నరసింహులు రాజు చిరంజీవి లక్ష్మీదేవి హనుమంతు చంద్ర మరియు వడ్డెర సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది....

# పల్లె ప్రగతికి బాటలు వేస్తూ పాడి రైతుకు బాసటగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం.






**గత ప్రభుత్వానిది స్కాముల్లో రికార్డు**
**కూటమి ప్రభుత్వానిది స్కీముల్లో రికార్డ్**
**గుంతకల్లు జనసేన నేత వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు జనవరి 11 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గత ప్రభుత్వానిది స్కాముల్లో రికార్డు – కూటమి ప్రభుత్వానిది స్కీముల్లో రికార్డ్ మరియు పల్లె ప్రగతికి బాటలు వేస్తూ పాడి రైతులకు బాసటగా కూటమి ప్రభుత్వ నిలుస్తుందని గుంతకల్లు జనసేన నేత వాసగిరి మణికంఠ అన్నారు.పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శనివారం కసాపురం గ్రామంలోని మినీ గోకులం షెడ్ల ప్రారంభోత్సవ వేడుకలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ మరియు గుంతకల్లు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి కుటుంబ సభ్యులతో కలిసి కసాపురం గ్రామంలో మినీ గోకులం షెడ్డులతో పాటు సిసి రోడ్లను కూటమి నాయకులు ప్రారంభించడం జరిగింది.కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం చొరవతో నియోజకవర్గంలోని మూడు మండలాల వ్యాప్తంగా అభివృద్ధి మరియు సంక్షేమ




కార్యక్రమాలతో ప్రజలందరి మన్నలు పొందుతూ ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాను పోలేదు,పాడి రైతులకు ఎంతో అవసరమయ్యే గోకులాలను గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో కేవలం 268 గోకులం షెడ్లను నిర్మిస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 6 నెలల్లో 12,500 షెడ్లను నిర్మించి పాడి రైతులకు అండగా నిలిచిందని,ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని సంక్రాంతి పండుగ ముందు పూర్తిచేసిన రోడ్లు,గోకులం షెడ్లు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కసాపురం గ్రామ ప్రజలు, ప్రభుత్వాధికారులు, వీర మహిళలు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం సభ్యత్వం వెంకట శివుడు యాదవ్



**ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** కడప జోన్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు మరియు కనేకల్ మండలానికి చెందిన తెలుగుదేశం నాయకులు మోద సుదర్శన్ ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలు నమోదు చేస్తుందని ఇంకా ఎవరైనా సభ్యత్వం చేసుకోనటువంటి వారు ఉంటే తొందరగా చేసుకునే విధంగా ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగింది అలాగే శాశ్వత సభ్యత్వ నమోదు కూడా తెలుగుదేశం నాయకులంతా ముందుకు వచ్చి త్వరగా చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నర్స నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాల ఆయాలకు కనీస వేతనాలు చెల్లించాలి. సీపీఎం.




**పోడూరు /పెనుగొండ. జనవరి 11,ప్రజాజ్యోతి న్యూస్ :** గత 5 సంవత్సరాలుగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో ఆయాలుగా పనిచేస్తున్న శానిటరీ వర్కర్స్ కు కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని, నెల నెలా వేతనాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామపంచాయతీ పార్కు వద్ద శనివారం జరిగిన శానిటరీ వర్కర్స్ సమావేశంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు.రోజుకు నాలుగు సార్లు టాయిలెట్స్ శుభ్రం చేస్తున్నారు. కానీ ప్రభుత్వ విధానాల కారణంగా ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఉన్నత పాఠశాలలో 300 విద్యార్థులకు ఇద్దరు ఆయాలు పనిచేస్తున్నారని, 300 మంది విద్యార్థులో ఒక విద్యార్థి తక్కువై 299 ఉంటే రెండవ ఆయాను దేవ, వదలి పాఠశాలల్లో తొలగించారని విమర్శించారు. ఉన్నత పాఠశాలలో 20 నుంచి 30 వరకు టాయిలెట్స్ ఉంటాయని ఒక ఆయా వాటిని శుభ్రం చేయడం సాధ్యం కానిది, కనుక 50 నుండి 200 వరకు విద్యార్థులు ఉంటే ముగ్గురిని పనిలో ఉంచాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని, కోరారు. స్కూళ్లలో ఆయాలచే పారిశుద్ధ్య పనులే కాక ఇతర పనులు కూడా చేయిస్తున్నందున వారికి పని భారం పెరుగుతున్నదని, ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూలులోనే ఉండాలని టీచర్లు ఆయాలపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటరీ వర్కర్స్ పనిని సమీక్షించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ పాదుషా, సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు ఉటాల కుమారి, వెన్నపు సుధారాణి, వమ్మి అరుణ, టి దుర్గ, బి .ఎం తాయారు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ మంజూరు చేయండి

**ధర్నా నిర్వహించిన ఆదివాసులు**




**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 11:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచిన ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ ఇవ్వకపోవడం దురదృష్టకరమని సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మాధవరావు, ఆదివాసి రాష్ట్ర సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు బాబా యోగి అన్నారు. శనివారం నాడు మెలియాపుట్టి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట ఐటిడిఎం మన్యం జిల్లాలో కలిసిపోయిందని కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మెలియాపుట్టిలో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేస్తూ వెంటనే మెలియాపుట్టి ఐటిడి ఏర్పాటు చేయాలని అన్నారు. గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సమస్యలు చెప్పుకోవడానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీతంపేట కి వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలాస, పాతపట్నం సభల్లో జిల్లాకి ఇటీవల హామీ ఇచ్చారని ,ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గిరిజన నాయకులు అన్నారు. జిల్లా వ్యాప్తంగా 16 ఆదివాసి

## సెయింట్ ఆన్స్ స్కూల్ స్వర్ణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే :ఎంజీఆర్



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 11:** పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్ 50 వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్కూల్ యాజమాన్యం నిర్వహించిన స్వర్ణోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1974లో 3 గదులు ముగ్గురు సిస్టర్ లు 13 మంది విద్యార్థులు తో ప్రారంభమై నేడు 3000 మందికి పైగా విద్యార్థులతో జిల్లాలో గుర్తింపు పొందిన సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూలుకు అభినందనలు తెలిపారు. అలాగే ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు డాక్టర్లు,ఇంజనీర్లు,లాయర్లు,పొలిటీషియన్లు,కేంద్ర రాష్ట్ర ఉద్యోగాల్లో ఉన్నత స్థానంలో ఉన్నందుకు మరోసారి స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.... ఏ అవసరం వచ్చిన నా తరఫున పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధర్మారావు పౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు.





**పోడూరు, జనవరి11,ప్రజాజ్యోతి న్యూస్ :** ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ముగ్గుల పోటీల కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో శనివారం నిర్వహించారు. పోడూరు మండల స్థాయి ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా మహిళలు పాల్గొని ఎంతో సుందరంగా ముగ్గులు వేసిన మహిళా మణులు ఈ కార్యక్రమంలో సుమారు 64 మంది పాల్గొనగా 7 నియోజకవర్గస్థాయి పోటీకి ఎంపిక అయ్యిన వారికి బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో పోడూరు మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు కర్నేన రోజారమణి దాసరి రత్నరాజు పాలవలస తులసిరావు భూపతి రాజు సత్యనారాయణ రాజు కుక్కల సత్యనారాయణ పెన్మత్స రాంబద్ర రాజు ఎంపీటీసీ సరస్వతి ఎంపీటీసీ శారద గండేటి వెంకటేశ్వరరావు బిరుదుకోట శేఖర్ జీకే జడ్డుసూరి దాసరి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు

## కోడిపందేలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవు.

**పోడూరు ఎస్సై సుధాకర్ రెడ్డి.**



**పోడూరు,జనవరి 11, ప్రజాజ్యోతి న్యూస్.** సంక్రాతి పండగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ సంక్రాంతి పండగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందేలు, పేకాట, గుండాట, చెక్క బొమ్మ లాంటి ఆటలపై డబ్బు పెట్టి ఆడడం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎలాంటి పరిస్థితులలో ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని, కోడి పందేల జూదరులను, కోడి కత్తుల తయారీదారులను, పేకాట శిబిరాల నిర్వాహకులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఎవరైనా మండలంలో కోడిపందాలు నిర్వహించిన వారికి ఆశ్రమం కల్పించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని కోరారు ఎక్కడైనా కోడి పందాలు, జూదం ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సంబంధిత పోలీసుస్టేషన్‌లో లేదా డయల్ 100కు సమాచారం తెలియజేయాలని కోరారు.

## గ్రామ సేవలో యువత

- కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారం
- దుర్వాసన తో గ్రామస్తుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

శుభ్రపరిచిన గ్రామ యువత



**జి సిగడాం , జనవరి 11 ,ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం ఆబోతుల పేట గ్రామ కాలువలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. దీంతో దోమల బెడద ఎక్కువైంది. దుర్గంధం తో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పై వెళ్లాల్సి వస్తే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలువల లోని మురికి పూడికతీత పనులు చేపట్టకపోవడం తో ఎక్కడ చెత్త అక్కడ ఆగిపోయి నీరు కదలని పరిస్థితి ఏర్పడింది. అధికారులు పట్టించుకోకపోవడం తో గ్రామ యువతే స్వయంగా కాలువలలోని పూడికలను తొలగించి శుభ్రపరిచారు. గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి ఉంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని అధికారులు పట్టించుకోవాలి అని యువకులు కోరారు. గ్రామ సేవలో తమ వంతు కృషి చేసిన యువకుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో 12,500 గోకులం షెడ్లు నిర్మాణంచేసాం





**పోడూరు, పెనుమంట్ర జనవరి 11,ప్రజాజ్యోతి న్యూస్ :** పాడి రైతులను ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం 12,500 గోకులం షెడ్లు నిర్మించిందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం పొలమూరు శివారు నాగళ్ళ దిబ్బ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో కౌరు కోరుకొండ నరసింహమూర్తి కి రూ 2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శరవేగంగా గోకులం షెడ్లు నిర్మాణం చేసిందని తెలిపారు . భవిష్యత్తులో మరో 20 వేల గోకులం షెడ్లు ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. పాడిపంటలు సమృద్ధిగా ఉన్ననాడే రైతు కుటుంబంలో సంక్రాంతి వెలుగులువిరజిల్లుతాయన్నారు. ఆచంట నియోజకవర్గం లో పెనుగొండ, పోడూరు, ఆచంట లో 112 మినీ గోకులం షెడ్లు మంజూరు చేశామన్నారు. పోడూరు మండలం తూర్పు పాలెం లోను, ఆచంట మండలం కోనపోతుగుంట , పెనుగొండ మండలం పెనుగొండలో గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. పాడి రైతుల ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోకులం షెడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. రైతు ఇంటికి దాన్యం వచ్చిన రోజే సంక్రాంతి ఉగాది పండుగలు జరుపుకోవడం హిందువుల సాంప్రదాయమని అన్నారు. ప్రతి ఒక్కరిలోనూ సాంస్కృతి సాంప్రదాయాలను ఇమిడింప చేసే విధంగా పాడిపంటల వృద్ధితో పండగ జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్, భూగర్భ జలాల పిడి డాక్టర్ సిహెచ్ అప్పారావు, సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి, సరోజినీ, టిడిపి జనసేన బిజెపి మండల అధ్యక్షులు నాయకులు, వాటర్ డిస్టిబ్యూటరీ సంఘం చైర్మన్ వెలగల బుల్లి రామిరెడ్డి, పొలమూరు నీటి సంఘం అధ్యక్షులు గుడాల వెంకటేశ్వ రరావు, మాజీ సర్పంచ్ చింతపల్లి రామకృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షులు పెనుమత్స వివేక రాఘవేందర్ రాజు, కండిబోయిన శ్రీనివాస్, షేక్ అలీ జిన్నా, ఎంపీడీవో శర్మ, తాసిల్దార్ వై రవికుమార్, పశు వైద్యురాలు వరలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఏపీవో ఇంచార్జ్ ఎం బాపూజీ. గ్రామ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అధికార ప్రతినిధిగా కోట గోవిందరావు

### మాజీ స్పీకర్ తమ్మినేని ని మర్యాదపూర్వకంగా కలిసిన కోట



**ఆముదాలవలస,జనవరి 11,ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస మండలం తమ్మయ్య పేట గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు కోట గోవింద రావు ను వైసిపి అధికార ప్రతినిధిగా వైసిపి అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు కోట గోవిందరావు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారా%శీ%ను తన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణారెడ్డి , ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ విజయ సాయి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ ,జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోటా గోవిందరావు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని కోట గోవిందరావు తెలిపారు. ఈయన ఎంపిక పట్ల పలువురు వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు .

# కుల పత్రాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు

# మానసిక క్షోభకు గురి చేస్తున్నారు



**గుంతకల్లు జనవరి 11 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** మాదాసి కురువ,మదారికురువ లకు కుల పత్రాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు మానసిక క్షోభకు గురి చేస్తున్నారుఅని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయమని గుంతకల్లు రెవిన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ ను మదాసికురువ/మదారి కురువ సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో గుంతకల్లు రెవిన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎస్. హరి ప్రసాద్ యాదవ్ ను మదాసికురువ,మాదారి కురువ నాయకులు మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మదాసికురువ , మదారి కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మగొండ రాజు మదారికురువ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జీవో నెంబర్ 25/2015 ప్రకారం మదాసికురువ , మదారికురువలు ఆంధ్రప్రదేశ్ లో 13 జిల్లాల్లో ఉన్నారని నివాసం ఉంటున్నారని ప్రభుత్వమే చెబుతున్నా ముఖ్యంగా అనంతపురము జిల్లా లో ఉన్నారని జిల్లా కలెక్టర్ , ఆర్డీవో లు యంఆర్వో లకు సర్కులర్ లు జారీ చేసినా కులపత్రాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మమ్మల్ని మానసికంగా క్షోభకు గురిచేస్తున్నారు ఎస్సీ జాబితాలో మదాసి కురువలు ,మదారికురువలు సీరియల్ నెంబర్ 31 ఉన్నా మీరు ఈ జిల్లా లో లేరు ప్రక్క జిల్లాలో అక్కడ ఉన్నారు అని ప్రక్క జిల్లా కర్నూలు లోని మా కులస్థులు అక్కడి మావారు కులపత్రానికి అప్లై చేసుకొని వెలితే ఇక్కడ లేరు అనంతపురము జిల్లా లో ఉన్నారని రెవెన్యూశాఖ అధికారులు సూచిస్తూ పొంతనలేని సమాధానాలు చెబుతూ నిర్లక్ష్యంగా వహిస్తున్నారని,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి మా కులానికి న్యాయం చేయాలని కోరడం జరిగింది. అనంతరం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ మాదాసి కురువ నాయకులు కడియాల శివ,లక్ష్మీ బాబు, కొమ్మి లింగమూర్తి, మధుబాబు,తిమ్మప్ప, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే: ఎంజీఆర్



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 11:** మెలియాపుట్టి మండలం శేఖరాపురం గ్రామంలో శనివారం నాడు దినపత్రిక క్యాలెండర్ లు ఆవిష్కరించారు. 2025 నూతన సంవత్సర సందర్భంగా సూర్య దినపత్రికను పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారది ల ఉంటూ ప్రజల యొక్క సమస్యలను అనునిత్యం ప్రభుత్వానికి తెలియజేస్తూ... ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించే దిశగా సూర్య దినపత్రిక పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు భారతీయ జనతా పార్టీ నాయకుడు సలాన శరత్ కుమార్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏఎంసీ మాజీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నంబాల వెంకటరావు, మాజీ ఎంపీపీ బైరసింగి లక్ష్మీనారాయణ,హనుమంతు చంద్రశేఖరం, తామాడ భాస్కరరావు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంను సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్లు రామలింగప్ప, జింకల రామాంజనేయులు





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:.కసాపురం** శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానములో ఈరోజు మున్సిపల్ ఎక్స్ చైర్మన్లు రామలింగప్ప రామాంజనేయులు ఎమ్మార్వో రమాదేవి డాక్టర్ శివాని స్వామి అమ్మవారిని దర్శించడం జరిగినది అనంతరం ఎక్స్ చైర్మన్ రామలింగప్ప మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మందిరం చాలా బాగుందని చుట్టూ ఉన్న ఉపాయాలు విగ్రహాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు దేవస్థానంలో స్వామి అమ్మవారి మూర్తులు విగ్రహాలు ఎంతో తేజస్సువంతంగా ఉన్నారు మనసుకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అలాగే అన్నదానం గొప్ప సంకల్పమని ఒకపక్క ఆలయం మరోపక్క అన్నదానం చేయటం తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు వారి మంచి మనసుకు నిదర్శనం అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది డాక్టర్ శివాని మాట్లాడుతూ దేవాలయం చాలా బాగుందని విగ్రహాలు శిల్ప సౌందర్యం ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తాయని అన్నారు తలారి పరుశురాముడు మాట్లాడుతూ ద్వాదశి రోజున కూడా అని కూడా పెద్ద సంఖ్యలో భక్తులకు రావడం చాలా సంతోషంగా ఉందని ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహా వైభవంగా కనుల పండుగగా జరిగిన మోక్షద్వారం గడప దర్శనం మరియు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వేడుకల్లో పట్టణ పల్లె ప్రజలతో పాటు కర్నూల్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వేలాదిమంది పాల్గొన్న భక్తులకు ప్రజలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో వీఆర్వో కృష్ణ ,మల్లి ,అంజి, రంగస్వామి ,ఆలయ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డులో ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించిన తలారి మస్తానప్ప



**గుంతకల్లు జనవరి 11 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుంతకల్లు పురపాలక సంఘం 18వ వార్డులో తాటాకుల వీధిలో శనివారం రైల్వే గోడ పాతది కావడంతో కూలిపోవడం జరిగింది. అక్కడున్న ప్రజలు 18వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ అయిన తలారి సరోజమ్మ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే సరోజమ్మ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు తెలియజేయ డంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గుమ్మనూరు నారాయణస్వామి సూచనలతో తలారి మస్తానప్ప,తలారి సరోజమ్మ మరియు సచివాలయ, మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే స్పందించి కూలి పోయిన గోడ సమస్యపై వచ్చిన ఫిర్యాదును పరిశీలించి సమస్యను పరిష్కరించారు. అనంతరం వార్డులోని పలు సమస్య ల గురించి వారు ఆరా తీశారు. అలాగే తలారి మస్తానప్ప పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు తలారి శివ, వాసు,తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ దంపతులు



**గుంతకల్లు టౌన్ ప్రజా జ్యోతి :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకోని ఈ రోజు ఉదయం ముందుగా మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లిశ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. జితేంద్ర గౌడ్ దర్శించుకోవడం జరిగింది. ముందుగా పురోహితులు మాజీ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక దర్శనం చేయడం జరిగింది. ఆలయ పురోహితులు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ వారి కుటుంబ సభ్యులు పేరుమీద ప్రత్యేక అర్చన చేసి అనంతరం శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ తెదేపా శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన గుమ్మనూరు నారాయణస్వామి





**గుంతకల్లు జనవరి 11 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మండలంలోని కసాపురం గ్రామంలో 8 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం, 2లక్షల 30 వేల రూపాయల తో మినీ గోకులం షెడ్డు రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్ టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు. శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయాన్ని ఒక మాస్టర్ ప్లాన్ తో నిర్మించి రాష్ట్రంలోనే కాకుండా దేశ స్థాయి కి ప్రసిద్ధి చెందేలా,వచ్చిన భక్తులకు అన్ని విధాలా సరిపడే సౌకర్యాలు కల్పించాలి అని గుమ్మనూరు నారాయణ స్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీడర్ సి బి ఎస్ కృష్ణారెడ్డి, జనసేన నాయకుడు వాసగిరి మణికంఠ,టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ టీడిపి ముఖ్య నాయకులు జనసేన ముఖ్య నాయకులు బిజెపి ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

భారతీయ సంస్కృతి సంప్రదాయాల ఆటలు వైపు యువత మొగ్గు చూపాలి.

యువత చదువుతో పాటు ఆట,పాటలు సమానంగా దృష్టి పెట్టాలి.

గేలుపు,ఓటములు సమానంగా స్వీకరించాలి.

నేడు ఓటమి రేపటికి గెలుపుకు నాంది.

నేటి యువత రాబోయే యువతరానికి దిశా నిర్దేశకులు కావాలిలి.

ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కఫ్ సౌత్ స్టేటు లెవెల్ వాలీబాల్ పోటీలు ప్రారంభం.

రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.




**పాలకొల్లు జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్ :** శనివారం స్థానిక బి.ఆర్.యం.వి పురపాలక సంఘం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కఫ్ సౌత్ స్టేటు లెవెల్ వాలీబాల్ పోటీలను రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు అద్నాన్ నయీమ్ అస్మి సంయుక్తంగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, ఏ ప్రాంతం నుండి వచ్చారు, వారి యోగక్షేమాలను మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి లు అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు క్రీడా సామాగ్రి కిట్లను అందజేశారు. క్రీడలను సంయుక్తంగా కలిసి ఆడి, క్రీడాకారులను ఉత్తేజపరిచారు.అనంతరం క్రీడలను మంత్రి రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తిలకించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గత 11 సంవత్సరాలుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలు, సంక్రాంతి సంబరాలు భాగంగా మూడు రోజులు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే గ్రౌండ్లో మూడు రోజులు పాటు రాత్రి, పగలు ఫ్లడ్ లైటింగులో జరిగే ఈ పోటీలు ఈ ఏడాది ప్రముఖ ఆడిటరు కీ!!శే !! కలిదిండి రామరాజు ( ఆడిటరు రామరాజు ) పేరిట జరుపుతున్నామని అన్నారు. పండుగలు రోజున జూదం, తదితర చెడు సంస్కృతి అలవాట్లు వైపు దృష్టి పెట్టకుండా భారతీయ సంస్కృతి సంప్రదాయాల ఆటలు వైపు యువత మొగ్గు చూపాలన్నదే కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం అన్నారు. పాలకొల్లుకు విశిష్టత గల వాలీబాల్ పోటీలను మహిళలు, పురుషులు వేర్వేరు విభాగాల్లో జరుగుతాయని అన్నారు.గత 11 సంవత్సరాలు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయని అంటే నియోజక వర్గం ప్రజలు అందిస్తున్న సహాయ సహకారాలతో పాటు వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నారని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.తదనంతరం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కోస్తా,ఆంధ్ర ప్రజలకు సంక్రాంతి ఒక ముఖ్య పండుగ అని,ఎప్పుడు వస్తుందని ఎదురు చూస్తారని అన్నారు. ఆంజనేయులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజలకు సేవా, అవగాహన కార్యక్రమాలు విజయ వంతంగా నడిపించడలో ఆయనకు ఎవ్వరు సాటి లేరన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు పాలకొల్లు నియోజక వర్గంలో స్పష్టంగా కనబడుతున్నాయని నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులనీ అన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు అందిస్తున్న ఘనత నిమ్మల రామానాయుడుకే దక్కుతుందని అన్నారు.నా సర్వీసులో ఇన్ని మంచి కార్యక్రమాలు జరుగుట ఒక్క పాలకొల్లు నియోజకవర్గం లోనే చూస్తున్నానని అన్నారు. ఇక్కడ సంక్రాంతి సంబరాలు చూస్తుంటే నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని,ఇంత ప్రజా నాయకులు ఉండుట పాలకొల్లు నియోజకవర్గ ప్రజలు అదృష్టమని, రాష్ట్రానికి నిమ్మల రామానాయుడు ఆదర్శనీయులు అని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు,డిఎస్పీ డా.శ్రీ వేద, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, పురపాలక సంఘం కమీషనరు బి.విజయ సారథి,తహశీల్దారు వై.దుర్గా కిషోర్,వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు, ఛాంబరు ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కారుమూరి వెంకట రత్న నరసింహరాజు, కాస్మో కల్చర్ స్పోర్ట్స్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, క్షత్రియ పరిషత్ చైర్మన్ సూర్యనారాయణ రాజు, వివిధ శాఖల అధికారులు, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చేట్టి బాబు,ఉన్నట్ల కబర్ధి, యర్రంశెట్టి పద్మారావు,బోనం చినబాబు, మామిడిశెట్టి పెద్దిరాజు,కోడి విజయ భాస్కర్,పెచ్చేట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాలవలస తులసీ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు వారి కుటుంబ సభ్యులు,టిడిపి,బిజెపి, జనసేన నాయకులు,పట్టణ ప్రముఖులు,పట్టణ,వివిధ గ్రామాల ప్రజలు,క్రీడా అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా డ్రోన్ కెమెరాతో నిఘా



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** సంక్రాతి పండుగ పురస్కరించుకొని జూదం సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి రామాంజనేయులు తెలిపారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూబాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ రూడి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి కోడిపందేల పేకాట మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశంలో చెప్పారు సంక్రాంతి సెలవుల దృష్ట్యా దొంగతనాలు సంఘ వ్యతిరిక కార్యకలాపాలైన కోడిపందేలు జూదం మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చె అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని ధనాన్ని నష్టపోతున్నారని తెలిపారు బాపట్ల సబ్ డివిజన్ పరిధి లో ఎలాంటి కోడి పందేలు జాదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు గతంలో ఇలాంటి కోడి పందాలు జూదం ఆడే వారిని గుర్తించి బైండోవర్ చేశామని తెలిపారు సదరు ప్రదేశాల నిర్వాహకులపై డ్రోన్ సహాయంతో ప్రత్యేక్ష నిఘా ఉంచుతూ ప్రత్యేక బృందాలును ఏర్పాటు చేసామని డిఎస్పి పేర్కొన్నారు సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు తీర్ధయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలపాలన్నారు సంక్రాతి పండుగకు సెలవులు పై వెళ్ళు వారు ఇంటిలో బంగారం వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరచుకోవాలని డిఎస్పీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ బాపట్ల టౌన్ సీఐ రాంబాబు బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు రూరల్ ఎస్సై శ్రీనివాసులు వారి సిబ్బంది పాల్గొన్నారు

# అశ్రునయనాలతో ఆర్ముడ్ రిజర్వ్ ఏఎస్ఐ అంతిమ యాత్ర



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** సంపూర్ణరావు కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంపూర్ణ రావు అంత్యక్రియలు జిల్లా ఎస్పీ ఆదేశాలతో శనివారం పేరాలలోని గాంధీ నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటికలో పోలీస్ లాంచనాలతో నిర్వహించారు. ఆయన మృతి పట్ల జిల్లా ఎస్పీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసినారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సమర్ధవంతంగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది దురదృష్టకర రీతిలో రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందడం చాలా బాధాకరమని చెప్పారు వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దగ్గర ఉండి పోలీస్ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించి రావలసిందిగా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు సంపూర్ణ రావు 1991 లో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ పదోన్నతులు పొంది ప్రస్తుతం బాపట్ల ఆర్మ్డ రిజర్వ్ విభాగంలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నారు శుక్రవారం విధులకు వెళుతుండగా ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయన మృతిపట్ల చీరాల డిఎస్పి మోయిన్ ఏ.ఆర్ డిఎస్పి విజయ సారథి ఆర్.ఐ లు చీరాల 1వ 2వ పట్టణ రూరల్ సిఐలు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనఃశాంతిని మనోనిబ్బరాన్ని ప్రసాధించాలని భగవంతుణ్ణి వేడుకున్నారు పోలీసు అధికారులు సంపూర్ణ రావు పార్థివ దేహం ఉన్న శవ పేటికను స్వయంగా స్మశాన వాటిక వద్దకు మోసారు అనంతరం పోలీస్ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25,000 నగదు సంపూర్ణ రావు సతీమణికి అందజేశారు

## 18 వ వార్డులో ప్రజా సమస్యలను పరిష్కరించిన టిడిపి వాల్మీకి సాధికార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి మస్తానప్ప



గుంతకల్లు జనవరి 11 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు): గుంతకల్లు పురపాలక సంఘం 18వ వార్డులో తాటాకుల వీధిలో శనివారం రైల్వే గోడ పాతది కావడంతో కూలిపోవడం జరిగింది. అక్కడున్న ప్రజలు 18వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ అయిన తలారి సరోజమ్మ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే సరోజమ్మ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు తెలియజేయ డంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గుమ్మనూరు నారాయణ స్వామి సూచనలతో తలారి మస్తానప్ప,తలారి సరోజమ్మ మరియు సచివాలయ, మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే స్పందించి కూలి పోయిన గోడ సమస్యపై వచ్చిన ఫిర్యాదును పరిశీలించి సమస్యను పరిష్కరించారు.అనంతరం వార్డులోని పలు సమస్యల గురించి వారు ఆరా తీశారు. అలాగే తలారి మస్తానప్ప పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు తలారి శివ, వాసు,తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అన్ని కులాలు సమర్పించి రాజు మిస్రాక్ కమిషన్ లేక ఇవ్వాలి



**గుంతకల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** శనివారం అనంతపురం నగరంలో ప్రెస్ క్లబ్ నందు.. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో 30 సంవత్సరాల పోరాట ఫలితం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనుకూలంగా ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన రాజు మిస్రాక్ కమిషన్ ఈనెల 20.వ తేదీన అనంతపురం నగరం జిల్లా లో పర్యటిస్తుంది ఈ సందర్భంగా వర్గీకరణకు సమర్థించిన అన్ని కులాలు ప్రజాసంఘాల తో కూడా కమిషన్కు లేఖలు ఇప్పించాలి. ఎస్ సీ ఉప కులాలలో వర్గీకరణ లేకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని జరిగిన వెనుకబాటుతనాన్ని కోల్పోయిన ప్రభుత్వ ఫలాలను లిఖితపూర్వకంగా సమర్పించాలని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు వైకె విశ్వనాథ మాదిగ. మాది ఉద్యోగస్తుల సంఘం జాతీయ కార్యదర్శి సాకే అమర్నాథ్ మాదిగ. ఎం ఎస్ పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మధు మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్ మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కసాపురం తలారి వెంకటేష్ మాదిగ. వివిధ నియోజకవర్గాల మండలాల అధ్యక్షులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆచంట నియోజకవర్గంలో 112 గోకులం షెడ్లు మంజూరు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.**



**పెనుగొండ జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్ :** ఆచంట నియోజకవర్గం లో 112 మినీ గోకులం షెడ్లు మంజూరు చేశామని 16 షెడ్లు పూర్తికాగా మిగిలిన వివిధ దశలో ఉన్నాయని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం పోడూరు మండలం తూర్పు పాలెం లోను, ఆచంట మండలం కోనపోతుగుంట , పెనుగొండ మండలం పెనుగొండలో గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. పాడి రైతుల ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోకులం షెడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. రైతు ఇంటికి దాన్యం వచ్చిన రోజే సంక్రాంతి ఉగాది పండుగలు జరుపుకోవడం హిందువుల సాంప్రదాయమని అన్నారు. ప్రతి ఒక్కరిలోనూ సాంస్కృతి సాంప్రదాయాలను ఇమిడింప చేసే విధంగా పాడిపంటల వృద్ధితో పండగ జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్, భూగర్భ జలాల పిడి డాక్టర్ సిహెచ్ అప్పారావు, సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి, సరోజినీ, టిడిపి జనసేన బిజెపి మండల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు గోకులాల షెడ్లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గంలో పలు మండలాలు గ్రామాలలో శనివారం సిసి రోడ్లు గోకులాల షెడ్లు ప్రారంభోత్సవంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే ఇటువంటి అనేక పథకాల ద్వారా గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు గోకులాల నిర్మాణాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తద్వారా ఆంధ్రప్రదేశ్ లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందటమే కాకుండా రైతులు ఆర్థికంగా నిలబడతారని ఎమ్మెల్యే తెలిపారు బాపట్ల నియోజకవర్గ పరిధిలోని వెస్ట్ బాపట్ల నరసయ్య పాలెం కంగాటపాలెం వెదులపల్లి స్టువర్టుపురం ఎట్రవారిపాలెం ముత్తయ్య పాలెం మద్దిబోయినవారిపాలెం పేరలి పలు మండలాల్లో గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులాలను సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ శ్రీనివాసరెడ్డి బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కమల సాంబశివరావు బాపట్ల మండల ప్రధాన కార్యదర్శి గుడిపల్లి సాంబశివరావు ఎం పి డి ఓ బాబురావు పంచాయితీ సెక్రటరీ సుధాకర్ చుక్క పాల్ రాజ్ గాజుల కేశవ గాంధీ,మరియు సచివాలయం సిబ్బంది తెలుగుదేశం జనసేన బీజేపి వివిధ గ్రామాల మండలాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలి




**సిద్దిపేట :** ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట మరియు మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు మేము బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని. ఇప్పుడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపాల్ ఽ సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అని దానిని సహకారం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యుడు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి లు హైకోర్టు జడ్జిని మరియు జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిస్టిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపండి

**మీవెంట మేం ఉంటాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ భవనాలు మంచి పనులు చేయాలంటే సర్కార్ భూములే లేకుండా చేశారు జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు కాబోతోంది. వేములవాడ ను ప్రసాద్ స్కీం కింద చేర్చబోతున్నాం ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైన నిధులను కేంద్రం నుండి తెచ్చేందుకు యత్నిస్తా గతంలో నన్ను ఏ కార్యక్రమాలకు పిలవలేదు, ఎప్పుడైనా పిలిస్తే ఆ అధికారిపై బదిలీ వేటు వేసే వాళ్లు ఇప్పుడైనా ప్రజల కోసం కలిసి పనిచేద్దాం అభివృద్ధి సాధిద్దాం. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్:సిరిసిల్ల కలెక్టరేట్ లో దివ్యాంగులకు కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఉపకరణాల పంపిణీ సహకరిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కు విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు. గత పాలకులు ప్రశ్నించే గొంతులను నొక్కారని ఆవేదన మధ్యతరగతి వ్యక్తులకు అధికారమొస్తే, పేద మధ్య తరగతి ప్రజలకు మేలు బండి సంజయ్, నేను, పొన్నం ఆ వర్గానికి చెందిన వాళ్లమే రాజన్న ఆలయానికి ప్రసాదం స్కీం కింద ఏటా 50 కోట్లు ఇప్పించండి. సీఎస్సార్ నిధులతో అభివృద్ధికి సహకరించండి నవోదయ ఇప్పించండి కలిసి అభివృద్ధి చేసేందుకు మేం సిద్ధమన్న ఆది శ్రీనివాస్. అవకాశముంటే మిడ్ మానేరు నుండి విజయవాడ కు సీ ప్లేన్ మంజూరు చేయించాలని సంజయ్ కు ఆది వినతి అధికారం ఉంటేనే కలెక్టరేట్ కు వస్తాం. లేకుంటే కలెక్టర్ ను వేధిస్తామని చెప్పే వాళ్లకు బుద్ధి చెబుతాం ఆక్రమించిన స్థలంలో పార్టీ ఆఫీస్ పెడితే చర్యలు తీసుకుంటే తప్పేంటి? దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ. రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను మళ్లీ కోరుతున్నా పేదల భూములను కబ్జాలు చేసినోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించనోళ్ల పై ఉక్కుపాదం మోపండి. మీ వెంట నాతోసహా వేల మంది అండగా ఉంటారు. ఈ విషయంలో మీరు ముందుకు పోవాలని కోరుతున్నా. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర యంత్రాంగాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయని, గత బీఆర్ఎస్ పాలకులు, కేసీఆర్ కుటుంబం ధరణి పేరుతో ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ చేశారని మండిపడ్డారు. అట్లాంటి వారిని ఉపేక్షించొద్దని, బుల్డోజర్లు దించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉప కరణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ, స్థానిక మున్సిపల్





ఛైర్మన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.

సమాజంలో అన్ని అవయవాలు ఉన్న మనమే అనేక సమస్యలకు సతమతమవుతున్నాం. ఇగ దివ్యాంగుల ఇబ్బందులు వర్ణణాతీతం. కానీ దివ్యాంగుల మనో నిబ్బరం, ధైర్యం గ్రేట్. మీకు మేం చేయాల్సిందల్లా అండగా ఉండటమే. నీతి నిజాయితీ ఉన్నోళ్లు వారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ వయోశ్రీ యోజన ఆర్.వి వై, పథకాల కింద ఈరోజు 69 లక్షల 54 వేల 911 రూపాయల విలువైన 675 పరికరాలను ఈరోజు 322 మంది దివ్యాంగులకు అందించడం చాలా సంతోషంగా ఉంది.

వీటిలో 87 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్స్, 85 సాధారణ ట్రైసైకిల్స్, 126 బిటిఇ, హెయిరింగ్ ఎయిడ్స్, 80 వీల్ చైర్స్, 127 వాకింగ్ స్టిక్స్ తోపాటు వివిధ సహాయక కిట్లు, సీపీ కుర్చీలు, ఇతర ప్రత్యేక పరికరాలు కూడా పంపిణీ చేస్తున్నం. రెండేళ్ల క్రితం ఈ జిల్లాలోనే 1930 మంది దివ్యాంగులకు 2 కోట్ల 33 లక్షల 47 వేల 768 రూపాయల సమసవిలువైన పరికరాలను పంపిణీ చేసిన విషయం నాకింకా గుర్తుంది. అట్లాగే కరీంనగర్ జిల్లాలో కూడా గతేడాది పెద్ద క్యాంపు నిర్వహించి 750 మందికిపైగా కోట్ల రూపాయల ఖర్చు చేసి పరికరాలు అందించినం.

కేవలం నాలుగేళ్లలోనే నా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు, మహిళలు, వృద్దుల సంక్షేమం కోసం 100 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినం. దివ్యాంగుల, వృద్దుల ఆశ్రమాలకు కేంద్రం పెద్ద ఎత్తున నిదులు మంజూరు చేస్తోంది.

రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు పోవాలని భావిస్తున్నా. దారి తప్పుతున్నోళ్లను దారికి తెచ్చేందుకు యత్నిస్తా. నేను 5 ఏళ్లలో ఎన్నడూ కలెక్టరేట్ కు రాలేదు. ఏ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఎందుకంటే గతంలో నన్ను ఏ కార్యక్రమానికి పిలవలేదు. కలెక్టరేట్ కు వెళితే.. వెంటనే బాధ్యులను బదిలీ చేసే వాళ్లు. అందుకే గతంలో ఒక ఎమ్మెల్యే కలిసి ప్రోగ్రాం పెడతామంటే... మ్యూజిక్ ప్రోగాం పెడదామా? అని వ్యంగ్యాస్త్రాలు విసిరా.

ఇప్పుడు ఆ పార్టీ నేతలు కలెక్టర్ ను దూషిస్తున్నరు అధికారులను పట్టుకుని తిడుతున్నరు. అటెండర్ నుండి కలెక్టర్ కావాలంటే కష్టపడి చదివి రావాలి

కలెక్టర్ ఎమ్మెల్యే లారా బీఆర్ఎస్ ప్రభుత్వం కబ్జా చేసిన స్థలాలు, భవనాలన్నీ స్వాధీన పర్చుకోండి. గతంలో ఎకరాలకు ఎకరాలు కబ్జాలు చేసి దోచుకుంటామంటూ చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేం. పొట్టోడిని పొడుగోడు కొడితే, పొడుగోడిని పోచమ్మ కొడతదనే సంగతి గుర్తుంచుకోవాలి.

నేను మళ్లీ కోరుతున్నా పేదల భూములను కబ్జాలు చేసిటోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించనోళ్ల పై ఉక్కుపాదం మోపండి. మీ వెంట వేల మంది అండగా ఉంటారు. ఎందుకంటే ప్రభుత్వ భవనాలకు, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా చేశారు. ధరణి పేరుతో భూములన్నీ దోచుకున్నరు. ఒక కుటుంబమే ఎక్కువగా లాభపడ్డది. ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ పరం చేశారు. ఇకపై అట్లా జరగడానికి వీల్లేదు. సిరిసిల్ల జిల్లాలో నవోదయ స్కూల్ త్వరలో మంజూరు కాబోతోంది. ఆ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినం. గతంలో ప్రసాద్ స్కీం కింద నిధులిస్తాం ప్రతిపాదనలు పంపాలని కోరితే నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మేం ప్రతిపాదనలు పంపిన వెంటనే పంపారు. అతి త్వరలోనే వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతాం.

నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా గెలిచానంటే మీరు పెట్టిన భిక్షే. మీరు గెలిపిస్తేనే ఈ స్థాయికి వచ్చిన కలిసి పనిచేస్తా. కేంద్రం నుండి అవసరమైన నిధులన్నీ తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా.

నా లక్ష్యం ఒక్కటే నా పార్లమెంట్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి పరికరాలివ్వాలి. వాళ్లను అన్ని విధాలా ఆదుకోవాలి. మనసులో వారికి ఏ బెంగ లేకుండా రోజువారీ జీవితం గడిచేలా చేయాలన్నదే నా సంకల్పం. అందుకే నా పార్లమెంట్ పరిధిలో పరికరాలు అందకుండా ఇంకా ఎవరైనా దివ్యాంగులు మిగిలి ఉంటే వాళ్ల జాబితా కూడా రడీ చేయండి. వాళ్లందరికీ పరికరాలు అందించే ఏర్పాట్లు చేద్దాం. ఈ జిల్లాలో ఇకపై ఏ ఒక్క దివ్యాంగుడి నోటి నుండి నాకు పరికరం అందలేదనే మాట రావొద్దు

# డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 26.437 కేజీల గంజాయిని కాల్చి బూడిద చేసిన పోలీసులు

**రాజన్న సిరిసిల్ల :** నిషేధిత గంజాయిని శాస్త్రీయ పద్దతిలో తగులబెట్టే ప్రక్రియలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సభ్యులు ఏఎస్పీ చంద్రయ్య,కమిటీ సభ్యులు మనకొండూర్ మండలం ఈదులగట్టపల్లి నందుగల వెంకటరమణ ఇన్సినేటర్స్ కామన్ బయో మెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ లో నేషనల్ డ్రగ్ డిస్పోజల్ లో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన 83 కేసులలో స్వాదీనపరచుకున్న 26 కిలోల 437 గ్రాముల నిషేధిత గంజాయిని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్దతిలో తగులబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న అతి పెద్ద సమస్య గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి తమ అమూల్యమైన భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారని అన్నారు. జిల్లాలోని పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా విడతల వారీగా చట్ట ప్రకారం తగులబెట్టుట జరుగుతుందని తెలియజేసారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ వెంట అదనపు చంద్రయ్య, డిసిర్బీ సి.ఐ శ్రీనివాస్, ఆర్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజలకు అండగా ముదునూరి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** విద్యుత్ షాక్ గురైన వ్యక్తులను పరామర్శించి ఆర్థిక సాయం అందచేసిన ముదునూరి కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు నియోజకవర్గం,ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన పులి వెంకటేష్,తోపాటి శ్రీనివాస్ ఇటీవల విద్యుత్ షాక్ కి గురై కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.ఈ నేపథ్యంలో ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులు ముదునూరి కృష్ణంరాజు వారిని పరామర్శించి ఒక్కొక్కరికి 5000 రూపాయలు నగదును ఆర్థిక సాయంగా అందించారు.ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు కష్టంలో ఉంటే ఎటువంటి సాయం చేయటానికి అయినా సరే, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,కోలా తాతబాబు, యాళ్ల ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో వడ్డె ఓబన్న కీలక పాత్ర పోషించారని అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్ తెలిపారు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పి ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు వడ్డే ఓబన్న రేనాటి ప్రాంతంలోని నొస్సం గ్రామంలో 1807 జనవరి 11 న జన్మించారని అడిషనల్ ఎస్పీ పేర్కొన్నారు ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారన్నారు ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికునిగా ఉండి బ్రిటీషు వారిపై జరిపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసే పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు పేద రైతులు గ్రామస్తుల హక్కులను కాపాడటానికి వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు ప్రతీ ఒక్కరూ స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి పోరాటపటిమల స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ నారాయణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు మెరైన్ పోలీసులు సంయుక్తంగా జిల్లాలోని సముద్ర తీరం వెంబడి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినారు ఎక్కువ సంఖ్యలో యాత్రికులు వస్తుంటారు కనుక దానికి అనుగుణంగా పోలీసు గస్తీ నిర్వహిస్తున్నారు బాపట్ల పట్టణంలో నివాసముండే 26 సంవత్సరాల వయస్సు గల మహిళ వ్యక్తిగత కారణాలతో శనివారం సూర్యలంక సముద్రపు తీరంలో ఆత్మహత్యకు యత్నించింది గస్తీ విధులలో ఉన్న సూర్యలంక అవుట్ పోస్ట్ మెరైన్ పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి అప్రమత్తంగా వ్యవహరించి ఆమె ప్రాణాలను కాపాడినారు ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి బంధువులను పిలిపించి వారికి అప్పగించినారు పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయమని యాత్రికుల రక్షణకు జిల్లా ఎస్పీ తీసుకున్న రక్షణ పరమైన చర్యలు అమోగమని యాత్రికులు కొనియాడినారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు

## క్లస్టర్ గేమ్స్ లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందించిన - శివ నారాయణ



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గం కొండుబొట్లు పాలెం సేసా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ తరఫున సేసా కన్వీనర్ ఎన్ శ్రావణ్ కుమార్ సీఈవో ఆధ్వర్యంలో క్లస్టర్ గేమ్స్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొని క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు ఈ కార్యక్రమంలో చివ్వాకుల సాంబయ్య ఉలిచి వెంకయ్య, శ్రీనివాసరావు కాసాని బుల్లి రాంబాబు మరియు పిడి డి శివన్నారాయణ సెలక్షన్ కమిటీ అబ్జర్వేర్ పాల్గొన్నారు వీరందరికీ సీసా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ తరపున అభినందనలు తెలియజేశారు

# దోసె పాన్‌కు అతుక్కుంటుందా?



కొందరు దోసెలు వేటేటప్పుడు ఇబ్బంది పడుతుంటారు. ఎందుకంటే పెనం మీద దోసెలు పదేపదే అతుక్కుంటూ ఉంటాయి. ఎంత ప్రయత్నించినా అలాగే జరుగుతుంటుంది. కొన్ని వంటింటి చిట్కాలను పాటిస్తే అద్భుతమైన దోసెలు వస్తాయి. దోస చాలా గృహాలలో ప్రధానమైన ఆహారాలలో ఒకటి. కొంతమందికి దోసె కాల్చినప్పుడు క్రిస్పీగా ఉండటాన్ని ఇష్టపడతారు. దోస చాలా గృహాలలో ప్రధానమైన ఆహారాలలో ఒకటి. కొంతమందికి దోసె కాల్చినప్పుడు క్రిస్పీగా ఉండటాన్ని ఇష్టపడతారు. కొందరికి దోసె మెత్తగా ఉండాలని ఇష్టపడతారు. మనకు ఇష్టమైన రకం దోసెలను కాల్చడానికి ప్రయత్నించినప్పుడు మాత్రమే దోసలో పోసిన పిండి పెనానికి అంటుకుంటుంది. ఇది చాలా సాధారణం. ఇలా దోసె పెనానికి అతుక్కోకుండా కొన్ని సులభమైన, ఉపయోగకరమైన చిట్కాలను తెలుసుకుందాం. ఈ చిట్కాలను ఉపయోగించడం వల్ల పాన్‌లో దోసె అంటకుండా క్రిస్పీగా మారుతుంది. దోస పోయడానికి ముందు, తరువాత ప్రతిరోజూ దోస పాన్‌లను జాగ్రత్తగా చూసుకోవాలి. ఇలా చేయకపోతే, దోసె పాన్‌కు అంటుకోవడం ప్రారంభమవుతుంది. దీంతో చాలా మంది నాన్ స్టిక్ పాన్ లను కొని వినియోగిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు కూడా చెబుతుంటారు. దోసెను ఐరన్ పాన్‌కు అంటుకోకుండా ఉండటానికి ఈ చిట్కాలు సహాయపడతాయి.

**దోసె పాన్‌కి అంటకుండా ఉండాలంటే ఏం చేయాలి?**

ఉల్లిపాయలు: దోసె పాన్‌ను ఓవెన్‌లో ఉంచిన తర్వాత నేరుగా దోసె వేయకుండా ఉల్లిపాయను సగానికి కట్ చేసి బాణలిపై బాగా రుద్దాలి. ఎందుకంటే ఉల్లిపాయలు దోసె పాన్ ఉపరితలాన్ని మృదువుగా చేస్తాయి. దాని చిన్న రంధ్రాలను మూసివేస్తాయి. దీని వల్ల పిండి అంటకుండా దోసె కరకరలాడుతూ వస్తుంది. నీరు, నూనె: ఒక గిన్నెలో కొద్దిగా నీరు, నూనె కలపండి. దోసె పాన్ వేడి అయ్యాక, పాన్‌లో నీరు, నూనె మిశ్రమాన్ని పోసి శుభ్రమైన గుడ్డతో తుడవండి. దీని వల్ల దోసె అంటకుండా ఉంటుంది. నూనె, బంగాళదుంపలు: సగం బంగాళదుంప తీసుకుని కత్తితో పొడవండి. దోసె పాన్‌కి నూనె రాసుకున్న తర్వాత బంగాళదుంపలతో బాగా రుద్దాలి. ఇది పాన్‌కు చక్కని ఆకృతిని ఇస్తుంది. దోస మంచిగా రావడానికి సహాయపడుతుంది. ఉప్పు, ఐస్ క్యూబ్: దోసె పాన్‌కి అంటుకుంటూనే ఉంటే, దానిపై కొంచెం ఉప్పు చల్లి, ఐస్ ముక్కతో రుద్దండి. తర్వాత, డిష్‌వాషింగ్ లిక్విడ్, స్క్రబ్బర్‌తో పాన్‌ను శుభ్రం చేశాక దోసెలు వేస్తే సూపర్‌గా వస్తాయి. మీడియా మంట: దోసె పాన్ వేడి అయిన తర్వాత, మంటను మీడియం వేడి మీద ఉంచి దోసెను ఉడికించడం మంచిది. దోస క్రిస్పీగా మారుతుంది. అధిక వేడి మీద కాల్చినప్పుడు దోస జిగటగా మారుతుంది.

## అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వార్షిక ఉత్సవాలు..



మూడు రోజుల పాటు అంటే, జనవరి 11నుండి 13 వరకు జరిగే ఈ మహా క్రతువు కోసం ఆలయ ట్రస్టు, జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా సంగీత, కళా ప్రపంచంలోని ప్రముఖులు కూడా పాల్గొంటారు. జనవరి 22న రామ లల్లా మూర్తి ప్రాణ ప్రతిష్ట జరిగింది. ఆశ్చర్యకరంగా, ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవాన్ని మాత్రం జనవరి 11న రామమందిరంలో జరిపిస్తున్నారు. దీనికి కారణం కూడా ఉందంటున్నారు వేద పండితులు, జ్యోతిష్యులు. కోట్లాది మంది హిందువుల విశ్వాసం.. రామ భక్తుల శతాబ్దాల కల నెరవేరిన సంఘటన అది.. గతేడాది జనవరి 22న ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామ మందిర ప్రతిష్ట జరిగిన రోజు.. దివ్య రామ మందిరంలో బాల రాముడు కొలువుదీరిన ఆ శుభ తరుణం.. ఇప్పుడు మొదటి వార్షికోత్సవం పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు యోగి సర్కార్ నిశ్చయించింది. అంగరంగ వైభవంగా బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్.. ఇప్పుడు ఈ వార్షికోత్సవాలను కూడా అంతే ఎత్తున నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా ప్రారంభించి..రాంలాలకు మహాభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఋషులు, సాధువులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మూడు రోజుల పాటు అంటే, జనవరి 11నుండి 13 వరకు జరిగే ఈ మహా క్రతువు కోసం ఆలయ ట్రస్టు, జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా సంగీత, కళా ప్రపంచంలోని ప్రముఖులు కూడా పాల్గొంటారు. అయితే, జనవరి 22న రామ లల్లా మూర్తి ప్రాణ ప్రతిష్ట జరిగింది. ఆశ్చర్యకరంగా, ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవాన్ని మాత్రం జనవరి 11న రామమందిరంలో జరిపిస్తున్నారు. దీనికి కారణం కూడా ఉందంటున్నారు వేద పండితులు, జ్యోతిష్యులు. ఆ ప్రకారం.. గతేడాది పుష్య (పౌష) శుక్ల ద్వాదశి నాడు అయోధ్యలో శ్రీ రామలల్లా విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఆ శుభదినాన్ని 'ప్రతిష్ఠ ద్వాదశి'గా జరుపుకోవాలని రామజన్మభూమి ట్రస్టు పిలుపునిచ్చింది. ఈ సంవత్సరం (2025) జనవరి 11న పుష్య శుక్ల ద్వాదశి. అలా ఈరోజు ప్రాణప్రతిష్ఠ వార్షికోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు.

## కుబూస్‌ని ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు



కుబూస్ అంటే చాలా మందికి షవార్మా గుర్తుకు వచ్చి ఉంటుంది. కుబూస్‌తో తింటే షవార్మా మరింత రుచిగా ఉంటుంది. కుబూస్ అనేది ఒక అరబిక్ డిష్. దుబాయ్‌లో వీటిని ఎక్కువగా చేసుకుని తింటారు. వీటిని మనం ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. కుబూస్‌ని వేటితో తిన్నా చాలా రుచిగా ఉంటాయి. కుబూస్ అంటే చాలా మందికి షవార్మా గుర్తుకు వచ్చి ఉంటుంది. కుబూస్‌తో తింటే షవార్మా మరింత రుచిగా ఉంటుంది. కుబూస్ అనేది ఒక అరబిక్ డిష్. దుబాయ్‌లో వీటిని ఎక్కువగా చేసుకుని తింటారు. వీటిని మనం ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. కుబూస్‌ని వేటితో తిన్నా చాలా రుచిగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ రెసిపీతో తింటే అదుర్స్ అంతే. సండే వచ్చిందంటే ఎలాగో నాన్ వెజ్ కర్రీస్ చేసుకుంటాం. అప్పుడు వీటిని కూడా చేసుకుని ఎంజాయ్ చేయవచ్చు. మరి ఈ కుబూస్‌ని ఎలా తయారు చేస్తారు?

కుబూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు: మైదా పిండి, ఈస్ట్, పంచదార, ఉప్పు, వేడి నీళ్లు, పాల పొడి.

కుబూస్ తయారీ విధానం: ముందుగా కుబూస్ తయారు చేయడానికి పిండి కలుపుకోవాలి. మీకు కావాల్సినంత పిండిని ఓ గిన్నెలోకి తీసుకుని అందులో కొద్దిగా ఉప్పు, రెండు స్పూన్ల మిల్క్ పౌడర్ వేయాలి. వేడి నీళ్లు కొద్దిగా తీసుకుని అందులో ఒక స్పూన్ షుగర్, కొద్దిగా ఈస్ట్ వేసి మిక్స్ చేయాలి. ఆ తర్వాత మిక్స్ చేసిన ఈస్ట్ మిశ్రమాన్ని.. పిండిలో వేసి చపాతీ పిండిలా మెత్తగా మిక్స్ చేసుకోవాలి. అయితే ఈ పిండిని బాగా కలిపితే కుబూస్ మెత్తగా వస్తాయి. చేతితో బాగా కలిపి.. ఓ గిన్నెలో వేసి ఆయిల్ రాసి మూత పెట్టాలి. కనీసం నాలుగు గంటల పాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత పిండి మొత్తం మిక్స్ చేయాలి. ఈ పిండిని ముద్దలుగా చేసి కుబూస్ తయారు చేసుకోవాలి. అయితే చపాతీల్లా మరీ పల్చగా కాకుండా.. కాస్త లావుగా తయారు చేసుకోవాలి. ఆ తర్వాత పాన్ పెట్టుకుని.. మీడియం మంట మీద వేడి రెండు వైపులా కాల్చుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే కుబూస్ సిద్ధం.

## నిద్ర బాగా పట్టాలా.. రాత్రి పూట అస్సలు తినొద్దు



రాత్రి పూట నిద్ర అనేది ఆరోగ్యానికి చాలా ముఖ్యం. నిద్ర సరిగ్గా ఉంటేనే ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. శరీరానికి, మనసుకు కూడా రెస్ట్ అనేది కావాలి. ఇవి లేకుంటే.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. మంచి నిద్ర కావాలంటే ఈ ఆహారాలకు దూరంగా ఉండాలి. ఉదయం లేచి ఎంత పని చేసినా రాత్రి పూట నిద్రపోతేనే ఒత్తిడి, అలసట, నీరసం వంటివి తగ్గుతాయి. అలా కాకుండా నిద్ర సరిగా పోకపోతే.. మాత్రం ఇబ్బందులు తప్పవు. చాలా మంది రాత్రి పూట తెలియకుండా చేసే కొన్ని తప్పుల కారణంగా నిద్ర సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది. కాబట్టి రాత్రి వేళలలో నిద్రించే ముందు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ ఫుడ్స్ ఏంటో చూసేయండి. చాలా మంది రాత్రి పూజా పిజ్జా, బర్గర్లు వంటి ఆహారాన్ని తీసుకుంటారు. వీటి కారణంగా నిద్రపై ఎఫెక్ట్ పడుతుంది. ఎందుకంటే ఇవి అంత తేలిగ్గా అరగవు. భోజనం చేసిన తర్వాత చాలా మంది స్వీట్స్ తింటూ ఉంటారు. స్వీట్లు, చాక్లెట్లు, క్యాండీస్ వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవి కూడా డైటరీ ఫుడ్స్ కాబట్టి.. జీర్ణం కావు. అంతే కాకుండా దగ్గు వంటివి వస్తాయి. నిద్రపోవడానికి ఇబ్బందిగా ఉంటుంది. రాత్రి నిద్రపోయే ముందు కెఫీన్, ఫ్యాటీ ఐటెమ్స్, కోకోవా వంటి ఆహారాలు తిన్నా కూడా నిద్ర సమస్యలు రావచ్చు. వీటి వలన అసిడిటీ సమస్య రావచ్చు. మద్యం, కార్బోనేటెడ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్‌కి కూడా దూరంగా ఉండాలి. అలాగే వాటర్, మజ్జిగ వంటివి కూడా తక్కువగా తీసుకోవాలి. దీని కారణంగా వాష్ రూమ్‌కి ఎక్కువగా వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట కేవలం తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. డిన్నర్ వీలైనంత తర్వగా కంప్లీట్ చేస్తేనే ఆరోగ్యానికి మంచిది.

## ఈ సీజన్‌లో జుట్టును కాపాడుకోండి ఇలా!



పెరుగులో టమాటో కలపడం వల్ల జుట్టుకు తేమ అందుతుంది. ఇందుకోసం టమాటో పేస్ట్‌ను పెరుగుతో బాగా కలిపి హెయిర్ మాస్క్‌ను సిద్ధం చేసుకోండి. శీతాకాలంలో జుట్టుకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఎందుకంటే ఈ సీజన్‌లో జుట్టు పొడిబారడం, చుండ్రు, జుట్టు రాలడం వంటి సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలను తగ్గించుకోవడానికి టమాటో మంచి ఎంపిక. టమాటోలో విటమిన్ ఎ, సి, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు హెయిర్ స్కాల్ప్ డ్యామేజ్ కాకుండా కాపాడి జుట్టు ఆరోగ్యంగా ఉంచుతాయి. విటమిన్ సి కొల్లాజెన్‌ను పెంచుతుంది. విచ్ఛిన్నతను తగ్గిస్తుంది. పొటాషియం చుండ్రు, దురదను తగ్గించే స్కాల్ప్‌కు పోషణ, తేమను అందిస్తుంది. అయితే మీ జుట్టుకు టమాటోతో పాటు ఇంకా ఏ పదార్థాలు వాడవచ్చో చూద్దాం.

**టమాటో- అలోవెరా**

టమాటోలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలబందతో కలిపి జుట్టుకు పట్టించడం వల్ల శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీని కోసం మీరు టమాటో గుజ్జును గ్రైండ్ చేసి, అలోవెరా జెల్‌తో కలిపి హైడ్రేటింగ్ పేస్ట్‌ను తయారు చేసుకోవచ్చు. దీని తరువాత మీ జుట్టు మీద 30 నిమిషాలు ఉంచి, ఆపై కడగాలి. ఇలా చేస్తే జుట్టు పెరుగుతుంది.

టమాటో- పెరుగు

పెరుగులో టమాటో కలపడం వల్ల జుట్టుకు తేమ అందుతుంది. ఇందుకోసం టమాటో పేస్ట్‌ను పెరుగుతో బాగా కలిపి హెయిర్ మాస్క్‌ను సిద్ధం చేసుకోండి. దీని తరువాత జుట్టు మీద 30 నిమిషాలు అప్లై చేసి, కడగాలి. ఇది మీ జుట్టును సిల్కీగా, మృదువుగా ఉంచడమే కాకుండా స్కాల్ప్ ను ఆరోగ్యంగా ఉంచుతుంది.

టమాటో- గుడ్డులోని తెల్లసొన

టమాటో- గుడ్డులోని తెల్లసొనతో హెయిర్ మాస్క్ చేయడానికి టమాటోను గ్రైండ్ చేసి అందులో గుడ్డులోని తెల్లసొనను మిక్స్ చేసి పేస్ట్‌ను సిద్ధం చేయండి. దీని తరువాత ఈ పేస్ట్‌ను జుట్టుపై 15 నిమిషాలు ఉంచి, ఆపై కడగాలి

# కలలో చనిపోయిన వ్యక్తులు కనిపిస్తే..

ప్రతి కలకి ఒక అర్థం ఉంటుందని స్వప్న శాస్త్రం చెబుతోంది. దీని ప్రకారం కలలో కనిపించే అన్ని విషయాలు భవిష్యత్ సంఘటనలను సూచిస్తాయి. అదేవిధంగా ఎవరికైనా కలలో చనిపోయిన వ్యక్తులు కనిపించడం. ప్రతి కలకి ఒక అర్థం ఉంటుందని స్వప్న శాస్త్రం చెబుతోంది. దీని ప్రకారం కలలో కనిపించే అన్ని విషయాలు భవిష్యత్ సంఘటనలను సూచిస్తాయి. అదేవిధంగా ఎవరికైనా కలలో చనిపోయిన వ్యక్తులు కనిపించడం వెనుక ఓ అర్థం ఉంటుందని స్వప్న శాస్త్రం అంటోంది. ఈ నేపథ్యంలో చనిపోయిన వ్యక్తులు కలలో చూడటం శుభమో, అశుభమో ఇక్కడ తెలుసుకోండి. చనిపోయిన వ్యక్తులు మీ కలలో మిఠాయిలు పంచుతున్నట్లు లేదా మీకు ఏదైనా ఇచ్చినట్లు కనిపిస్తే, అది శుభప్రదం అని అంటారు. మీరు మీ చనిపోయిన వ్యక్తులకు ఇచ్చిన శ్రాద్ధకర్మలతో వారు చాలా సంతోషంగా ఉన్నారని అర్థం. అలాగే, మీరు త్వరలో మీ ఇంట్లో సంతోషకరమైన వార్తను వింటారని ఇది సూచిస్తుంది. చనిపోయిన వ్యక్తులు కలలో మాట్లాడుకుంటున్నట్లు కనిపించినా ఆ కలలను శుభప్రదంగా భావిస్తారు. అలా చూసినట్లయితే.. సమీప భవిష్యత్తులో మంచి విజయం అందుతుందని అర్థం. మీకు అలాంటి కల కనిపిస్తే, రాబోయే కాలం చాలా బాగుంటుందని అర్థం. చనిపోయిన వ్యక్తులు కలలో కనిపించి వెంటనే మాయమైతే అశుభం. అటువంటి కలను చూడటం అంటే మీరు పెద్ద ఇబ్బందుల్లో పడతారని అర్థం. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఇష్టమైన దైవాన్ని పూజించాలి. అలాగే మీరు కలలో మీ చనిపోయిన వ్యక్తులు చాలా కోపంగా ఉన్నట్లు కనిపిస్తే, మీరు చేసిన పనికి చనిపోయిన వ్యక్తులు సంతోషంగా లేరని అర్థం. ఇంట్లో పృథ దోషం ఉందని కలల వివరణ చెబుతుంది.



## బిజినెస్

### వచ్చే రెండేళ్లలో 50 అమృత్ భారత్ రైళ్ల తయారీ



భారతీయ రైల్వే ప్రయాణికుల కోసం ఎన్నో రకాల సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. పేద కుటుంబాలు తక్కువ ధరల్లో ఎక్కువ దూరం ప్రయాణించే విధంగా కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వచ్చే రెండేళ్లలో 50 వరకు అమృత్ భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో 50 అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శుక్రవారం తెలిపారు. అమృత్‌భారత్ వెర్షన్ 2.0 రైళ్లలో కొత్తగా 12 రకాల మార్పులు చేపట్టినట్లు తెలిపారు. దీని నిర్మాణ సమయంలో పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్నట్లు చెప్పారు. ఉంచుకుంటారు. ఈ మేరకు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బారావుతో కలిసి శుక్రవారం కోచ్ ఫ్యాక్టరీని సందర్శించారు. అమృత్ భారత్ రైళ్లతో పాటు, వందేభారత్ 2.0 స్లీపర్ రైళ్ల తయారీని పరిశీలించారు. అలాగే తమిళనాడు ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. కేంద్రం, ఆయన మంత్రిత్వ శాఖ ప్రజల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. కాగా, అమృత్ భారత్ మొదటి ఎడిషన్‌ను 2024 జనవరిలో ప్రధాని మోదీ ప్రారంభించారు. అమృత్ భారత్ రెండో ఎడిషన్ రైళ్లను ఇక్కడ తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని, గత ఒక సంవత్సరం అనుభవం ఆధారంగా, అమృత్ భారత్ రెండవ ఎడిషన్‌లో అనేక రకాల మార్పు చేర్పులు చేస్తున్నట్లు చెప్పారు. సెమీ ఆటోమేటిక్ కప్లెట్స్, మాడ్యులర్ టాయిలెట్స్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ ఫీచర్, ఎమర్జెన్సీ బ్రేక్ సిస్టమ్, వందే భారత్ రైళ్ల తరహాలో నిరంతరం వెలిగే లైట్లు, ఛార్జింగ్ పోర్టులతో పాటు బెర్తుల డిజైన్ కూడా మార్చినట్లు వెల్లడించారు. ప్యాంట్రీ కారును సమూలంగా మార్చినట్లు తెలిపారు. అయితే తక్కువ ఖర్చుతో దూర ప్రాంతాలకు వెళ్లే వారికి మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని అందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. అమృత్ భారత్ రైళ్లలో చేపడుతున్న మార్పుల గురించి ఎక్స్‌లో ఖాతాలో ఓ పోస్టు కూడా చేశారు మంత్రి.

### వ్యక్తిగత రుణాలకుస్థిర వడ్డీ రేట్లు తప్పనిసరి




నెలవారీ వాయిదాల (ఈఎంఐ) పద్ధతిలో చెల్లించే వ్యక్తిగత రుణాలను బ్యాంకులు తప్పనిసరిగా స్థిర వడ్డీ రేట్లకూ మంజూరు చేయాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) స్పష్టం చేసింది. దీనికి సంబంధించి తరచుగా అడిగే కొన్ని ప్రశ్నల (ఎఫ్ఏక్యూ)ను విడుదల చేసింది. అన్ని రకాల వ్యక్తిగత రుణాలకూ ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ రుణాలు మంజూరు చేసేటప్పుడే వార్షిక వడ్డీ రేటును బ్యాంకులు తమ కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్ (కేఎఫఎస్), రుణ ఒప్పందంలో తెలియజేయాలని కోరింది. ఏ కారణం చేతనైనా రుణ చెల్లింపు సమయంలో ఈఎంఐ లేదా కాలపరిమితి మారితే ఆ విషయాన్ని కూడా బ్యాంకులు రుణ గ్రహీతలకు తెలియజేయాలని స్పష్టం చేసింది. ప్రతి మూడు నెలలకు జారీ చేసే స్టేట్‌మెంట్స్‌లోనూ బ్యాంకులు అప్పటి వరకు వసూలు చేసిన అసలు, వడ్డీ వివరాలు, ఈఎంఐ మొత్తం, ఇంకా ఎన్ని ఈఎంఐలు చెల్లించాలి? ఇంకా చెల్లించాల్సిన అసలుపై చెల్లించవలసిన వడ్డీ రేటు కూడా తెలియజేయాలని కోరింది. వడ్డీ రేట్లను సవరించేటప్పుడు బ్యాంకుల వ్యక్తిగత రుణ గ్రహీతలకు తమ బోర్డు ఆమోదించిన విధానానికి అనుగుణంగా స్థిర వడ్డీ రేటుకు మారే అవకాశాన్ని తప్పనిసరిగా కల్పించాలని కూడా ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

## డాలర్ దెబ్బకు కరిగిపోతోన్న

# విదేశీ మారకం నిల్వలు



ప్రపంచ మార్కెట్‌లో రోజు రోజుకు రూపాయికి విలువ లేకుండా పోతోంది. తాజాగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 86కు క్షీణించి.. దేశ చరిత్రలోనే అత్యంత కనిష్ట స్థాయిని చవి చూసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో తడబడుతున్న రూపాయిని నిలబెడుతామని 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలకు.. ప్రస్తుత వాస్తవ పరిస్థితులు తీవ్ర భిన్నంగా ఉన్నాయి. పదేండ్ల క్రితం డాలర్‌తో రూపాయి మారకం విలువ 64 దిగువన ఉండగా.. ప్రస్తుతం ఈ విలువ అమాంతం పడిపోవడం తీవ్ర ఆందోళనకరం. శుక్రవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు పతనమై 86కు పరిమితమయ్యింది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో 85.88 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో స్వల్పంగా పుంజుకుని 85.85 వద్ద ట్రేడింగ్ కాగా.. తుదకు 14 పైసలు కోల్పోయి 86 వద్ద ముగిసింది. గురువారం సెషన్‌లోనూ 17 పైసలు తగ్గి 85.86 వద్ద నమోదయ్యింది. భవిష్యత్తు సమీపంలో మరింత పతనమయ్యే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో దిగుమతులు, విదేశీ అప్పు చెల్లింపులు, వాణిజ్య చెల్లింపులు తీవ్ర భారం కానున్నాయి. దేశీయంగా ద్రవ్యోల్బణం పెరగనుంది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన ఆర్థికాంశాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 1.96 శాతం పెరిగి 78.43 డాలర్ల వద్ద ట్రేడింగ్ అయ్యింది. వారాంతం సెషన్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 241.30 పాయింట్లు లేదా 0.31 శాతం నష్టంతో 77,378.91కి పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 95 పాయింట్లు లేదా 0.40 శాతం తగ్గి 23,431 వద్ద ముగిసింది. దీంతో వరుసగా మూడు రోజులు నష్టాలు చవి చూసినట్లయ్యింది. ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు వరుసగా ఐదో వారంలోనూ కరిగిపోయాయి. జనవరి 3తో ముగిసిన వారంలో 5.7 బిలియన్ డాలర్లు తరిగిపోయి 634.58 బిలియన్ డాలర్లకు పరిమితమయినట్లు ఆర్బీఐ వెల్లడించింది. ఇది 10 నెలల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. ఇంతక్రితం నాలుగు వారాల్లో 17.8 బిలియన్ డాలర్లు క్షీణించాయి. 2024 సెప్టెంబర్‌లో ఆల్‌టైం గరిష్ట స్థాయి 704.89 బిలియన్ డాలర్లుగా ఉన్న మారకం నిల్వలు.. అప్పటి నుంచి దాదాపు 70 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.6 లక్షల కోట్లు) విలువ చేసే విదేశీ మారకం నిల్వలు తగ్గిపోయాయంటే పరిస్థితి తీవ్రత స్పష్టమవుతోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో చిక్కుకోనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఇటిఎఫ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టాలి?

ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు దాని రాబడిని తనిఖీ చేస్తాము. రిటర్న్ కాకుండా, పరిగణనలోకి తీసుకోవలసిన అనేక ఇతర అంశాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో జుఖీని ఎంచుకునే సమయంలో మీరు దాని ప్రయోజనాల గురించి తెలుసుకోవాలి. మీరు ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు దాని నుండి మీకు ఎంత లాభం వస్తుందో చూడటం చాలా ముఖ్యం. లాభం కాకుండా మనం అనేక ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. జుఖీలలో ఇన్వెస్ట్ చేసేటప్పుడు తెలుసుకోవలసిన అనేక విషయాలు ఉన్నాయి. ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టే మొత్తం పెరుగుతూనే ఉంది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ చాలా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. మీరు ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నారా? మీరు ఈటీఎఫ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టాలి? దాని ప్రయోజనాలు ఏమిటి? మొదలైన వాటిని తెలుసుకోవడం మంచిది. ఇటిఎఫ్ లేదా ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ అనేది ఇండెక్స్‌ను ట్రాక్ చేసే మ్యూచువల్ ఫండ్ లాంటిది. ప్రధాన వ్యత్యాసం ఏమిటంటే ఇది పాసివ్ ఫండ్, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో షేర్ల వలె ట్రేడింగ్ చేయవచ్చు. జుఖీ లలో పెట్టుబడి పెట్టడానికి అనేక కారణాలను పేర్కొనవచ్చు. ఇటిఎఫ్‌ని కొనుగోలు చేయడం ద్వారా మీరు ఒకటి కాదు అనేక కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడతారు. ఉదాహరణకు, చీఅట్ఎ50 జుఖీ ఆ సూచికను ట్రాక్ చేస్తుంది. మీరు నిఫ్టీ50 ఇటిఎఫ్‌ని కొనుగోలు చేసినప్పుడు ఆ ఇండెక్స్‌లోని 50 స్టాక్‌లకు వాటి వెయిటేజీ ఆధారంగా పెట్టుబడి కేటాయించబడుతుంది.




## స్పోర్ట్స్

## ఛాంపియన్స్ ట్రోఫీ కోసం

# టీమిండియా ప్రకటన ఆలస్యం

ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి జట్టును ప్రకటించేందుకు ఐసీసీ జనవరి 12ను గడువుగా నిర్ణయించింది. అయితే బీసీసీఐ ఆలస్యం చేయవచ్చు. మీడియా నివేదికల ప్రకారం, ఐసిసి సూచనలను అనుసరించి టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ జట్టును సకాలంలో ప్రకటిస్తారని భావించారు. అయితే, తాజా సమాచారం ప్రకారం బీసీసీఐ దీనికి కొంత సమయం డిమాండ్ చేయనుంది. అయితే ఇంగ్లండ్‌తో జరిగే 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టును రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది.

**జట్టును ఎప్పుడు ప్రకటిస్తారు?**

ఐసీసీ సాధారణంగా అన్ని జట్లను తన టోర్నమెంట్‌లకు 4 వారాల ముందు తమ తాత్కాలిక జట్టును ప్రకటించమని అడుగుతుంది. అప్పుడు మార్పులకు కూడా సమయం ఇస్తుంది. కానీ, పాకిస్థాన్, దుబాయ్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం, అతను మొత్తం 8 జట్ల నుంచి తన జట్టును 5 వారాల ముందుగానే డిమాండ్ చేశాడు. జనవరి 12న అన్ని జట్లు తమ జాబితాను సమర్పించాల్సిందిగా కోరింది.

క్రిక్‌బజ్ నివేదికను విశ్వసిస్తే, బీసీసీఐ ఒక వారం ఆలస్యం కావొచ్చు. భారత జట్టును వెల్లడించేందుకు తనకు కొంత సమయం ఇవ్వాలని ఆమె ఐసీసీని అభ్యర్థించనుంది. జనవరి 18-19 నాటికి ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్ ఇండియాను ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఇంగ్లండ్ మినహా మరే జట్టు తమ జట్టును ఇంకా ప్రకటించలేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు జనవరి 22 నుంచి స్వదేశంలో ఇంగ్లండ్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఫిబ్రవరి 6 నుంచి 3 వన్డేల సిరీస్ జరగనుంది. ఈ రెండు సిరీస్‌లకు టీమిండియా ఇంకా ప్రకటించలేదు. నివేదిక ప్రకారం, రెండు మూడు రోజుల్లో టీ20 సిరీస్ కోసం జట్టు జాబితాను విడుదల చేస్తారు. బంగ్లాదేశ్‌పై ఫీల్డింగ్ చేసిన ఆటగాళ్లు ఈ సిరీస్‌లో ఆడాలని భావిస్తున్నారు. వన్డే సిరీస్‌కు సంబంధించిన ప్రకటనలో కాస్త జాప్యం జరిగే అవకాశం ఉంది.




**ఈ ఆటగాళ్లకు అవకాశం లభించవచ్చు..**

టి20 సిరీస్‌లో అర్షదీప్ సింగ్ పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తుండగా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లకు విశ్రాంతి ఇచ్చారు. ఇందులో సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ కూడా ఆడతాడనే ఆశ లేదు. అయితే, అతను సుమారు 1.5 సంవత్సరాల తర్వాత వన్డే సిరీస్ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి రావచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీకి అతని ఎంపిక దాదాపు ఖాయంగా పరిగణిస్తున్నారు. షమీ ఇటీవల బెంగాల్ తరపున దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో కూడా పాల్గొన్నాడు. నివేదిక ప్రకారం, షమీకి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్లియరెన్స్ లభించింది. వీరితో పాటు వాషింగ్టన్ సుందర్, యశస్వి జైస్వాల్ వన్డే సిరీస్‌లో కనిపించగా, నితీష్ కుమార్ రెడ్డి టీ20లో మాత్రమే కనిపించనున్నారు.

## 1955 బంతుల్లోనే సరికొత్త చరిత్ర..

## రికార్డులు బ్రేక్ చేసిన కోహ్లీ మాజీ టీంమేట్

బిగ్ బాష్ లీగ్ 28వ మ్యాచ్‌లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగి హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మెల్‌బోర్న్‌లోని ఎంసీజీ స్టేడియంలో సిడ్నీ సిక్సర్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో మెల్‌బోర్న్ స్టార్స్ తరపున ఆడిన మాక్స్‌వెల్ 32 బంతుల్లో 3 సిక్సర్లు, 5 ఫోర్లతో అజేయంగా 58 పరుగులు చేశాడు. ఈ 58 పరుగులతో గ్లెన్ మ్యాక్స్‌వెల్ బిగ్ బాష్ లీగ్‌లో 3000 పరుగులు పూర్తి చేశాడు. దీంతో బీబీఎల్‌లో ఈ ఘనత సాధించిన 5వ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. దీనితో పాటు బిగ్ బాష్ లీగ్ చరిత్రలో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా కూడా మ్యాక్స్‌వెల్ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు క్రిస్ లిన్ పేరిట ఉండేది. 2011 నుంచి బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న క్రిస్ లిన్ 2,016 బంతుల్లో 3000 పరుగులు పూర్తి చేశాడు. దీంతో బీబీఎల్‌లో అత్యంత వేగంగా 3000 పరుగుల మార్క్‌ను దాటిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇప్పుడు గ్లెన్ మాక్స్‌వెల్ కేవలం 1,955 బంతుల్లో 3000 పరుగులు పూర్తి చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు. బిగ్ బాష్ లీగ్ చరిత్రలో 2000 కంటే తక్కువ బంతుల్లో 3000 పరుగుల మార్క్‌ను దాటిన ఏకైక బ్యాట్స్‌మెన్ కూడా అతనే. బిగ్ బాష్ లీగ్‌లో ఇప్పటివరకు 110 ఇన్నింగ్స్‌లు ఆడిన గ్లెన్ మాక్స్‌వెల్ 2 సెంచరీలు, 19 అర్ధసెంచరీలతో మొత్తం 3047 పరుగులు చేశాడు. ప్రస్తుతం పరుగుల జాబితాలో 5వ స్థానంలో ఉన్న మ్యాక్స్‌వెల్, క్రిస్ లిన్ (3908)ను అధిగమించేందుకు 862 పరుగులు చేయాల్సి ఉంది.



### టెస్టులకు రవీంద్ర జడేజా గుడ్‌బై ?





టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టులకు గుడ్‌బై చెప్పబోతున్నట్లు సమాచారం. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేసిన పోస్ట్‌ను బట్టి తెలుస్తున్నది. జడేజా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా టెస్ట్ జెర్సీని షేర్ చేశాడు. ఈ క్రమంలో క్రికెట్ నిపుణులతో పాటు అభిమానులు ఆల్‌రౌండ్ రిటైర్మెంట్ గురించి హింట్స్ ఇచ్చినట్లుగా పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పలువురు యూజర్లు స్పందించారు. ఓ యూజర్ రిటైర్మెంట్‌కు సంకేతమా? అంటూ ప్రశ్నించగా.. మరొకరు శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత టీ20 క్రికెట్‌కు జడేజా రిటైర్మెంట్ ప్రకించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వన్డే, టెస్టుల్లో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చెత్త ఫామ్ కారణంగా విమర్శలు ఎదుర్కొన్నారు. వీరిద్దరంత కాకపోయినా జడేజాపై సైతం విమర్శలు వచ్చాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను టీమిండియా 1-3 తేడాతో ఓటమిపాలైంది. ఆసిస్ పర్యటనలో జడేజా మూడు మ్యాచుల్లో కేవలం నాలుగు వికెట్ల తీశాడు. 27 సగటుతో 135 పరుగులు చేశాడు. సమాచారం మేరకు.. జడేజా ప్రదర్శనపై సైతం సెలెక్టర్లు దబుష్టి సారించారని.. సెలక్షన్ కమిటీతో బీసీసీఐ జడేజా భవిష్యత్‌పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. జడేజా ఇకపై టెస్టుల్లో కొనసాగడం కష్టమేనని పలు మీడియా నివేదికలు పేర్కొంటున్నారు. భారత్ ఈ నెల 22 నుంచి ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచుల టీ20, మూడు వన్డేలు ఆడనున్నది. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. ఇంగ్లాండ్ సిరీస్‌తో పాటు చాంపియన్స్ ట్రోఫీకి సైతం జట్టును త్వరలోనే ప్రకటించనున్నారు. ఈ క్రమంలో ఇంగ్లాండ్‌తో సిరీస్, ఐసీసీ ఈవెంట్‌కు జడేజాను ఎంపిక చేస్తారా? లేదా? అన్ని ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ని దృష్టిలో పెట్టుకొని సెలక్షన్ కమిటీతో పాటు హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఆలోచన ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో జడేజాకు అవకాశం ఇవ్వాలా? యువ ఆటగాళ్లను ఎంపిక చేయాలా? అన్న విషయంపై సెలెక్టర్లు చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది.

# సౌత్ వాళ్లు తిండి అయినా మానేస్తారు కానీ సినిమాలు చూడడం మానరు



'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.

## బాక్సాఫీస్‌పై 'గేమ్ ఛేంజర్' దండయాత్ర.. మొదటి రోజే రూ.186 కోట్లు



రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్.. సెట్స్‌పైకి వెళ్లేది అప్పుడే!




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో తారక్ సినిమా చేయబోతున్నాడు. రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ షూటింగ్‌ను సంక్రాంతి అనంతరం జనవరి 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. కర్ణాటకలోని మంగళూరులో ఈ మూవీ షూటింగ్ తొలి షెడ్యూల్ స్టార్ట్ అవ్వనున్నట్లు ఇందులోనే ఎన్టీఆర్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు 7 నెలలలో ఈ సినిమా షూటింగ్‌ని కంప్లీట్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతి లోపు సినిమాను తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

## పెళ్లైన మూడేళ్లకే విడాకులు



### ఇప్పుడు మరొకరిని ప్రేమించి, పెళ్లాడింది..

నిన్నమొన్నటివరకు కనిపించిన చాలా మంది హీరోయిన్స్ ఇప్పుడు కనబడుటలేదు. సినిమాలకు దూరంగా ఫ్యామిలీతో గడిపేస్తున్నారు. వరుస సినిమాతో హీరోయిన్స్ గా అలరించిన చాలా మంది భామలు ఇప్పుడు సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. అలంటి వారిలో పైన కనిపిస్తున్న హీరోయిన్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఒకరు. తెలుగు, తమిళ్, మలయాళ భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఇక తెలుగులో ఆరు సినిమాలే చేసింది. కానీ స్టార్ హీరోయిన్ రేంజ్ లో క్రేజ్ సొంతం చేసుకుంది. నటనతోనే కాదు అందంలోనూ ఈ అమ్మడు అప్సరసే.. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా స్టార్ హీరోల సరసన నటించింది. కానీ ఇప్పుడు ఊహించని విధంగా టాలీవుడ్ కు దూరం అయ్యింది. ఓ దర్శకుడిని ప్రేమించి పెళ్లాడింది. కానీ వీరికాపురం కొన్నాళ్లే నిలబడింది. మూడేళ్లకే మొగుడికి విడాకులు ఇచ్చేసింది. ఆతర్వాత మరోసారి ప్రేమలో పడి పెళ్లి చేసుకొని పిల్లాడిని కూడా కనేసింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు తన క్యూట్ నెస్ తో ప్రేక్షకులను కట్టిపడేసిన అమల పాల్. ఈ ముద్దుగుమ్మ ముందుగా మైన అనే తమిళ్ డబ్బింగ్ సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఆ సినిమాలో డీ గ్లామర్ లుక్ లో నటించి ఆకట్టుకుంది. తెలుగులో నాగ చైతన్య హీరోగా నటించిన బెజవాడ సినిమాతో అడుగుపెట్టింది. ఆ సినిమా తర్వాత సిద్దార్థ్ తో చేసిన లవ్ ఫెయిల్యూర్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది అమలా పాల్. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన నాయక్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన ఇద్దరమ్మాయిలతో సినిమాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి ఆతర్వాత తెలుగులో అనుకున్నంతగా ఆఫర్స్ రాలేదు. నానితో చేసిన జెండాపై కపిరాజు సినిమా వచ్చివెళ్లిన విషయం కూడా చాలా మందికి తెలియదు. అలాగే పిట్ట కథలు అనే సినిమా చేసింది. ఆతర్వాత ఎక్కువగా తమిళ్, మలయాళ సినిమాల పైనే ద్రుష్టి పెట్టింది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ తమిళ్ దర్శకుడు ఎల్ విజయ్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. 2014లో పెళ్లి చేసుకున్న ఈ జంట.. ఆతర్వాత 2017లో2017లో మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత ఆమె నటుడు జగత్ దేశాయ్ ను 2023 నవంబర్ 5న వివాహం చేసుకుంది. వీరికి ఇటీవలే ఓ బిడ్డకూడా జన్మించింది.



## 'లవ్ టుడే' బాలీవుడ్ రీమేక్‌లో శ్రీదేవి చిన్న కూతురు

దివంగత నటి శ్రీదేవి కుమార్తెలు ఇండస్ట్రీలో బిజీ అవుతున్నారు. ఇప్పటికే పెద్ద కూతురు జాన్వీకపూర్ బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో సినిమాలు చేస్తుంది. రీసెంట్‌గా దేవరతో హిట్ కూడా అందుకుంది. ఈ క్రమంలోనే శ్రీదేవి చిన్న కూతురు ఖుషి కపూర్ కూడా వరుస అవకాశలతో బిజీ అవుతుంది. 'ది ఆర్చీస్' తో నటిగా తెరంగేట్రం చేసిన ఖుషి కపూర్ 'లవ్యాపా' అంటూ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆమిర్‌ఖాన్ తనయుడు జువైద్ ఖాన్ ఈ సినిమాలో హీరోగా నటిస్తుండగా.. అద్వైత్ చందన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకున్న లవ్ టుడే సినిమాకి ఈ చిత్రం రీమేక్‌గా వస్తుంది. ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కల్పతి ఎస్. అఘోరం, కల్పతి ఎస్. గణేష్, కల్పతి ఎస్. సురేష్‌తో పాటు ఫ్రోస్ట్ పాయ సృష్టి బెహల్, భావన తల్వార్, మధు మండేనా సంయుక్తంగా నిర్మిస్తుండగా.. ఖుషీ కపూర్, జునైద్ ఖాన్, గ్రుషా కపూర్, అశుతోష్ రాణా, తన్వికా పార్లికర్, కికు శారదా, దేవిషి మందన్, ఆదిత్య కులశ్రేష్ట్, నిఖిల్ మెహతా, జాసన్ థామ్, యూసుస్ ఖాన్, యుక్తం ఖోల్సా, కుంజ్ ఆనంద్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో పోషిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com